ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు

శుక్రవారం 24 జనవరి 2025 | 5



రామచంద్రపురంలో కేక్ కట్ చేస్తున్న మంత్రి సుభాష్

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు వార్తలు 8లో

వెన్నెల్లో.. హాయ్.. హాయ్..



దిండి వద్ద రాత్రి బస కల్పించే ఏపీటీడీసీ హౌస్‌బోటు

- ఉమ్మడి తూ.గో. జిల్లాలో పర్యాటకం పరుగులు పెట్టేలా ప్రభుత్వం కసరత్తు
- త్వరలో గోదావరిలో రాత్రివేళల్లోను హౌస్‌బోట్లలో పర్యాటకులకు బస సదుపాయం
- కోనసీమ జిల్లాలో దిండి నుంచి అంతర్వేది వరకు విహరించేలా ఏపీటీడీసీ, ప్రైవేటు బోట్లు
- ప్రస్తుతం ఒక్క బోటే అందుబాటులో.. ఇందులో రాత్రి బసకు యమా డిమాండ్
- అటు పాపికొండలకు వెళ్లే పర్యాటకులు ఒకటి రెండు రోజులు బోటులో ఉండేలా ప్లాన్
- ప్రస్తుతం ఉదయం నుంచి సాయంత్రం వరకే రాకపోకలు
- అటు కాకినాడ హోప్‌ఐలాండ్‌కు మరో రెండు నెలల్లో బోటు షికారు ప్రారంభించే అవకాశం

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

గోదావరి నది అందచందాల గురించి వర్ణించడానికి మాటలు చాలవు.. వంపులు పోతూ వయ్యారాలు ఒలికించే నదీ పాయలు.. కొండల నడుమ నుంచి పారే నీరు.. ఒకపక్క ఇసుక తిన్నెలు.. ప్రకృతి సౌందర్యాలు అన్నీ ఇన్నీ కావు.. అంతేకాదు అలా గోదావరిలో బోటుపై రాత్రి బస చేస్తూ నదిలోంచి వెన్నెలను చూస్తే ఆ మజాయే వేరు.. చెప్పాలంటే వెన్నెల్లో గోదావరి అందాలు అనంతం...అయితే ఈ తీపి జ్ఞాపకాలు పర్యాటకులకు అందించేలా రాష్ట్రప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం కోనసీమ జిల్లా దిండి, పాపికొండల్లోను ఏపీటీడీసీ, ప్రైవేటు హౌస్‌బోట్లను త్వరలో పెద్దఎత్తున అందుబాటులోకి తీసుకురాబోతోంది. ప్రస్తుతం ఉదయం పూట మాత్రమే గోదావరి అందాలు పర్యాటకులకు కనువిందు చేస్తుండగా, త్వరలో రాత్రి వేళల్లోను గోదావరి అందాలు కనులారా వీక్షించేలా బోట్లకు అనుమతులు ఇవ్వబోతోంది. అటు కాకినాడ నుంచి హోప్‌ఐలాండ్‌కు సైతం బోటు షికారును పునరుద్ధరించబోతోంది.

ఎన్నెన్ని అందాలో...

రాజమహేంద్రవరం నుంచి కోనసీమ జిల్లా వరకు అఖండ గోదావరి పర్యాటకులను ఎంతగానో అలరిస్తోంది. పాపికొండల నుంచి దిండి వరకు సువిశాల నదీ ప్రాంతం, చుట్టూ అనేక కొండలు, మధ్యలో లంకలు.. చూడ్డానికి రెండు కళ్లు చాలవు. ప్రకృతి అందచందాలకు నెలవైన గోదావరిని పర్యాటకపరంగా మరింత పెద్దఎత్తున ఉపయోగించాలని రాష్ట్రప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులో ప్రధానంగా గోదావరి అంటే బోటు షికారు ఒక్కటే కాకుండా రాత్రివేళ సైతం గోదావరి అందాలు చూడడంతో పాటు బోటులోనే రాత్రివేళ బస చేసి తనవితీరా జ్ఞాపకాలు పోగేసుకునేలా చేయడానికి భారీగా బోట్లను సిద్ధంచేస్తోంది. రాష్ట్రపర్యాటక అభివృద్ధి సంస్థతోపాటు, ప్రైవేటు సంస్థల నుంచి హౌస్ బోట్లను టెండర్ల ద్వారా రంగంలోకి దించబోతోంది. వీటిని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాతోపాటు తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం నుంచి పాపికొండల వరకు పగలు, రాత్రివేళల్లో తిప్పబోతోంది. ప్రధానంగా కోనసీమ జిల్లాలోని దిండి వద్ద ప్రస్తుతం ఏపీటీడీసీకి చెందిన రెండు హౌస్‌బోట్లు అందుబాటులో ఉన్నాయి. ఒకటి మరమ్మతులకు గురవగా, మరొకటి పర్యాటకులను గోదావరిలో తిప్పుతోంది. రాత్రిపూట సైతం దిండి రిసార్టుకు ఆనుకుని గోదావరిలో దీన్ని ఉంచి పర్యాటకులకు బస సదుపాయం కల్పిస్తోంది. రెండు పడక గదులు ఉండే ఈ హౌస్ బోటులో రెండు కుటుంబాలు పిల్లలతో గడిపేలా ప్యాకేజీలు వసూలు చేస్తోంది. ఒక్కో కుటుంబానికి 24 గంటల విహారం, బసకు రూ.15వేలు వసూలు చేస్తోంది. రాత్రికి దిండికి తీసుకువచ్చి బోటులోనే నదిలో ఉంచుతోంది. దీనికి డిమాండ్ ఉండడంతో త్వరలో ఆరు వరకు ఈ తరహా బోట్లను అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. ఇందులో ఏపీటీడీసీ రెండు మిగిలినవి ప్రైవేటు బోట్లు ఉండేలా అధికారులు టెండర్లు సిద్ధం చేశారు. ఇవి అంతర్వేదితోపాటు అలా నదిలో పర్యాటకులను తిప్పి రాత్రికి తీసుకువస్తాయి. తిరిగి ఉదయం వరకు నదిలోనే ఈ బోటులో బసచేయవచ్చు. అటు పాపికొండలకు పర్యాటకుల నుంచి డిమాండ్ అధికంగా ఉంటోంది. అయితే గండిపోచమ్మ ఆలయం నుంచి పాపికొండలకు వెళ్లే బోట్లన్నీ తిరిగి సాయంత్రానికి వచ్చేస్తాయి. కానీ రాత్రివేళ గోదావరి అందాలు తనివితీరా చూసే అవకాశం ఎవరికీ లేదు. ఈ నేపథ్యంలో త్వరలో పాపికొండల వరకు హౌస్‌బోట్లో వెళ్లి ఒకటి రెండురోజులు బోట్లలోనే బసచేసి తిరిగి వచ్చేలా చేయడానికి పర్యాటకశాఖ సన్నాహాలు చేస్తోంది. రాత్రివేళ ఇసుకతిన్నెలకు కాస్త సమీపంలో సురక్షితంగా లంగరు వేయడం లేదా ఏదైనా ప్రాంతానికి సమీపంలో బోటును నిలిపి ఉంచి అందులో బస ఉండేలా చేయబోతున్నారు. ప్రస్తుతం ఇక్కడకు ఏపీటీడీసీకు ఒక్క బోటే ఉంది.

హోప్ ఐలాండ్‌కు చలో..

కాకినాడ నుంచి సముద్రంలో ప్రయాణించి హోప్‌ఐలాండ్‌కు బోటులో వేళ్తే ఆ మజాయే వేరు. చుట్టూ సముద్రం, కళ్లముందు నుంచే వెళ్లే భారీ నౌకలు.. సముద్రం మధ్యలో సుందరమైన దీవి హోప్‌ఐలాండ్. గత వైసీపీ ప్రభుత్వం హోప్‌ఐలాండ్‌కు బోటు షికారు నిలిపివేసింది. దీంతో పర్యాటకులు ఎంతో నిరాశకు గురయ్యారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తిరిగి హోప్‌ఐలాండ్‌కు బోటు షికారు ప్రారంభించేలా చర్యలు చేపట్టింది. పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లడంతో సర్వీసులు మొదలుపెట్టడానికి సమ్మతించారు. ఇటీవల ఓ కంపెనీ పర్యాటకశాఖ మంత్రిని కలిసి బోటు షికారు ప్రారంభించడానికి సమ్మతి తెలిపింది. త్వరలో టెండర్లు పిలిచి రెండు లేదా మూడు నెలల వ్యవధిలో బోటు షికారు ప్రారంభిస్తారు.





ప్రమాదంలో మరణించిన హోమిని కళ్యాణి (ఫైల్‌ఫొటో).. విలపిస్తున్న తల్లి, బంధువులు



రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు-కాతేరు మధ్యలో గోదావరి గామన్ బ్రిడ్జి రోడ్డులో బోల్తా కొట్టిన కావేరీ బస్సు

వేగం.. ప్రాణం

అర్ధరాత్రి ఘోర ప్రమాదం

గామన్ బ్రిడ్జి రోడ్డులో కాతేరు వద్ద కావేరీ ట్రావెల్స్ బస్సు బోల్తా

యువతి మృతి.. ముగ్గురికి తీవ్ర గాయాలు..

17మందికి గాయాలు -7లో

అదుపు తప్పిన ప్రైవేట్ ట్రావెల్స్.. పెరుగుతున్న ప్రమాదాలు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ప్రైవేట్ బస్సులు అదుపు తప్పుతున్నాయి. పరిమితులను మించి, నిబంధనలను ధిక్కరించి రోడ్ల మీద వేగంగా పరిగెడుతున్నాయి. జాతీయ రహదారుల్లో ఈ బస్సుల వేగం చూస్తే ఎవరికైనా భయం కలగవలసిందే. అనేక ప్రమాదాలు చేస్తూ క్షేమంగా ఇంటికి చేరవలసిన మనుషులను కాటికి పంపిస్తున్నాయి. రాజమహేంద్రవరం నాలుగో గోదావరి బ్రిడ్జి అప్రోచ్ రోడ్డులో బుధవారం అర్ధరాత్రి కావేరి ట్రావెల్స్ బస్సు బోల్తా కొట్టిన ప్రమాదంలో ఒక యువతి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రగాయాలతో కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, రాజమండ్రి జీజీహెచ్‌లో మరో ముగ్గురు ఐసీయూలో ఉన్నారు. చాలామంది గాయపడ్డారు. ఈ ప్రమాదానికి కారణం ఎవరు ఏమి చెప్పినా వేగమే ప్రధాన కారణం. ఇటీవల ఈ రోడ్డు మీద మరమ్మతులు చేస్తున్నారు. ప్లాస్టిక్ బ్లాక్‌లు అడ్డంగా పెట్టి ట్రాఫిక్ డైవర్ట్ చేస్తున్నారు. బుధవారం పనులు చేసిన అధికారులు రోడ్డు డైవర్షన్ కోసం పెట్టిన ప్లాస్టిక్ బ్లాక్‌లను తీయలేదు. కావేరి బస్సు డ్రైవర్ అతి వేగంగా రావడం, దగ్గరగా వచ్చిన తర్వాతే బ్లాక్‌ను చూసి డైవర్షన్ రోడ్డులోకి సడన్‌గా తిప్పే ప్రయత్నంలో ప్రమాదం జరిగినట్టు రవాణాశాఖ అధికారుల కథనం.

స్పీడ్ నియంత్రణ పట్టించుకోని డ్రైవర్లు

జాతీయ రహదారుల్లో కూడా వాహనాల వేగానికి నియంత్రణ ఉంది. కానీ ఎవరూ పట్టించుకోరు. అతివేగంగా తక్కువ సమయంలోనే గమ్యం చేరిపోవాలనే ఆలోచనతో ఈ ప్రమాదాలకు గురవుతున్నారు. ఎక్స్‌ప్రెస్ హైవేలు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల్లో వాహనాల వేగానికి అధికారుల నిర్ణయించిన వేగం పరిమితి ఉంది. కానీ రోడ్డెక్కితే చాలు అడ్డూఅదుపూ లేదు. ఎక్స్‌ప్రెస్ హైవేలలో గంటకు 80 నుంచి 100 కిలోమీటర్ల వేగం వరకూ వెళ్లవచ్చు. గోదావరి జిల్లాల్లో గుండుగొలను నుంచి కొవ్వూరు టోల్‌ప్లాజా వరకూ ఉన్న రోడ్డు మాత్రమే ఎక్స్‌ప్రెస్ హైవే. ఈ రోడ్డు ఆరు వరసల వరకూ ఉంది. లారీలకు 80 నుంచి 100 కిలోమీటర్ల వేగం వరకూ అనుమతి ఉంటుంది. ఇక మిగతావన్నీ జాతీయ రహదారులు, స్టేట్ రహదారులే. మిగతాచోట్ల 80కు మించి వెళ్లకూడదు. ఆర్టీసు బస్సుల స్పీడ్ కేవలం గంటలకు 60 కిలోమీటర్లు మాత్రమే. అమరావతి, ఇంద్రా వంటి బస్సులకు మాత్రం గంటకు 80 కిలోమీటర్ల స్పీడ్‌తో వెళ్లడానికి అనుమతి ఉంది. కాలేజీ, స్కూల్ బస్సులు కూడా గంటకు 60 కిలోమీటర్ల వేగంకంటే ఎక్కువ వేగంతో నడపకూడదు. హైవేలో కార్లు, మోటారు సైకిళ్లు 70 కిలోమీటర్ల వేగం వరకే వెళ్లాలి. రాష్ట్ర, జిల్లా రోడ్లలో కేవలం గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల స్పీడ్‌తో మాత్రమే పయనించాలి. కానీ వీటి పరిమితి మించి వెళుతున్నవారే ఎక్కువ.

బస్సుల రిజిస్ట్రేషన్ అంతా ఈశాన్య రాష్ట్రాల్లోనే..

ఏపీ ప్రాంతాల్లోని బస్సులు కూడా ఏపీ ప్రభుత్వ అదుపులో లేకపోవడం గమనార్హం. 2021లో అప్పటి వైసీపీ ప్రభుత్వం కేంద్ర ఒత్తిడికి లొంగడం వల్ల ప్రైవేట్ బస్సుల రిజిస్ట్రేషన్లు కూడా ఏపీలో జరగని పరిస్థితి ఏర్పడింది. ఈశాన్య రాష్ట్రాల్లో రోడ్డు టాక్స్ తక్కువ ఉందనే కారణంతో ఏపీలో నడిచే బస్సులన్నీ నాగాలాండ్ వంటి ఈశాన్య రాష్ట్రాలతోపాటు, పుదుచ్చేరి, యానాం ప్రాంతాల్లోనూ జరుగుతున్నాయి. 2021 నుంచి ఇప్పటివరకూ అనేక కొత్త ట్రావెల్స్ రోడెక్కినప్పటికీ ఒక్కటి కూడా ఏపీ రవాణాశాఖ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ కాలేదు. దీనివల్ల ఏపీకి వచ్చే ఆదాయం కూడా పోతోంది. కానీ నడిచేది, వ్యాపారం చేసుకునేది మాత్రం రాష్ట్రంలోనే. అసలు మన రాష్ట్రంలో ఎన్ని ప్రైవేట్ బస్సులు తిరుగుతున్నాయనే లెక్కలు కూడా మన వద్ద లేని పరిస్థితి ఉంది. బస్సు ఓనర్ ఎవరో కూడా పూర్తి వివరాలు లేని పరిస్థితి. దీంతో ఈ బస్సులను పనికట్టుకుని తనిఖీ చేసే బాధ్యత కూడా ఎవరూ తీసుకోవడం లేదు. ఏదైనా ప్రమాదం జరిగితేనే సమస్య బయటకు వస్తుంది. అధికారులూ కదులుతున్నారు.

అత్యాధునిక సౌకర్యాలతో రైతు బజార్

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

కలెక్టర్ మహేష్‌కుమార్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్

అమలాపురం రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అమలాపురం రైతు బజార్ ఈ నెల 25న పునఃప్రారంభించనున్న దృష్ట్యా రైతుబజార్‌లోని దుకాణ సముదాయాన్ని జాయింట్ కలెక్టర్ నిషాంతితో కలిసి కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ గురువారం పరిశీలించారు. ప్రస్తుతం 1.20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రైతుబజార్ ప్రాంగణ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించి ఆయా శాఖల సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతు బజార్ ఎదురుగా, పక్కన ఉన్న భూములు ఎవరివని అడిగి తెలుసుకున్నారు. అమలాపురంలో రైతు బజార్‌ను అత్యాధునికంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానంగా మెయిన్‌రోడ్డు నుంచి రైతు బజార్‌కు ఉన్న రోడ్డు, డ్రైన్లను వెంటనే ఆధునీకరించాలన్నారు. టాయిలెట్స్ సదుపాయం కల్పించాలన్నారు. ప్రస్తుతం దుకాణ సముదాయంలో 74 షాపులు ఉండగా 60 షాపుల ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరించినట్టు ఉద్యానవన శాఖ జిల్లా అధికారి బీవీ రమణ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. లంక ప్రాంతాల నుంచి కూరగాయలను తరలించేందుకు ప్రత్యేక బస్సు సదుపాయం కల్పించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తిని ఆయన ఆదేశించారు.

25న రైతుబజార్ పునఃప్రారంభం..

మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25న రైతు బజార్‌ను పునఃప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా వాణిజ్య, వ్యవసాయశాఖ మార్కెటింగ్ అధికారి కేపీస్వీ విశాలాక్షి తెలిపారు. రైతుబజార్ లోని అధికారుల కార్యాలయాలకు రంగులు వేయడం ప్రారంభించారు. రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో రైతు బజార్‌ను ప్రారంభిస్తామన్నారు. రైతు బజార్ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఆర్డీవో కొత్త మాధవి, డీఆర్డీఏ పీడీ డాక్టర్ వి.శివశంకర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కేవీఆర్ఆర్ రాజు, తహశీల్దార్ పలివెల అశోక్‌ప్రసాద్, ఎంపీడీవో ఉండ్రు బాబ్జి రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడల పూర్వవైభవం కోసమే కోనసీమ క్రీడోత్సవం

- కలెక్టర్ మహేష్‌కుమార్
- ముగిసిన కోనసీమ క్రీడోత్సవాలు
- విజేతలకు బహుమతి ప్రదానం

అమలాపురం టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): క్రీడల ఆవశ్యకతను గుర్తించి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కోనసీమ క్రీడోత్సవం నిర్వహించినట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చెప్పారు. విద్యాశాఖ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థల సమన్వయంతో కోనసీమ క్రీడోత్సవం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కోనసీమ క్రీడోత్సవాలు మరపురాని జ్ఞాపకంగా నిలిచిపోతాయన్నారు. అమలాపురం జీఎంసీ బాలయోగి స్టేడియంలో క్రీడోత్సవాల ముగింపు సభ, బహుమతుల ప్రదానోత్సవం గురువారం సాయంత్రం నిర్వహించారు. చిన్నతనం నుంచి 9వ తరగతి వరకు మాత్రమే శరీరాకృతిని, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకునేందుకు మెండుగా అవకాశాలు ఉంటాయని, ఆ దిశగానే క్రీడోత్సవాలకు నాంది పలికినట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు మాట్లాడుతూ క్రీడల పట్ల ఉన్న మక్కువను నెరవేర్చుకునేందుకు, క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయన్నారు. జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు రంకిరెడ్డి కాశీవిశ్వనాథం మాట్లాడుతూ కలెక్టర్ ఒక విజన్‌తో ఇటువంటి క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. 7, 8, 9 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన ఫైనల్ పోటీలు బాలయోగి స్టేడియంలో హోరాహోరీగా సాగాయి. విజేతలకు కలెక్టర్ మహేష్‌కుమార్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అమలాపురం, రామచంద్రపురం, కొత్తపేట ఆర్డీవోలు కె.మాధవి, బి.అఖిల, పి.శ్రీకర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకుడు పీఎస్ సురేష్‌కుమార్, డీఎస్డీవో జీవీఎస్ సుబ్రహ్మణ్యం, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ట్రోఫీ అందిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, పక్కన ఎస్పీ కృష్ణారావు



బాస్కెట్ బాల్ పోటీ జరుగుతున్న దృశ్యం

జిల్లాస్థాయి విజేతల వివరాలు

బ్యాడ్మింటన్‌లో అమలాపురం మున్సిపల్ హైస్కూల్ బాలికల జట్టు విన్నర్‌గాను, రాజోలు జడ్పీ హైస్కూల్ జట్టు రన్నర్‌గా నిలిచింది. కబడ్డీలో మామిడికుదురు జడ్పీహెచ్ఎస్ బాలుర జట్టు విన్నర్‌గాను, భైరవపాలెం జడ్పీహెచ్ఎస్ రన్నర్‌గాను నిలిచింది. బాలికల విభాగంలో మోరి జడ్పీ హైస్కూల్ విన్నర్‌గాను, బట్టేలంక జడ్పీహెచ్ఎస్ రన్నర్‌గాను నిలిచింది. ఖోఖోలో సమనస బీసీ వెల్ఫేర్ స్కూల్ బాలుర జట్టు విన్నర్‌గాను, బట్టేలంక జడ్పీహెచ్ఎస్ రన్నర్‌గాను, బాలికల విభాగంలో తొండవరం జడ్పీహెచ్ఎస్ విన్నర్‌గాను, భైరవపాలెం రన్నర్‌గాను నిలిచింది. వాలీబాల్‌లో ద్వారపూడి జడ్పీహెచ్ఎస్ బాలుర జట్టు విన్నర్‌గాను, సిరిపల్లి జడ్పీహెచ్ఎస్ రన్నర్‌గాను, బాలికల విభాగంలో గొల్లవిల్లి జడ్పీహెచ్ఎస్ విన్నర్‌గాను, ఈతకోట జడ్పీహెచ్ఎస్ రన్నర్‌గాను నిలిచింది. బాస్కెట్‌బాల్‌లో రామచంద్రపురం ఎస్కేపీజీఎన్ స్కూలు విన్నర్‌గాను, అమలాపురం జడ్పీ బాలుర హైస్కూల్ రన్నర్‌గాను నిలిచాయి. బాలికల విభాగంలో ఎస్కేపీజీఎన్ స్కూల్ విన్నర్‌గాను, అంబాజీపేట జడ్పీహెచ్ఎస్ విన్నర్‌గాను నిలిచింది. అథ్లెటిక్స్ విభాగంలో వంద మీటర్ల పరుగు పందెం బాలుర విభాగంలో పి.గన్నవరం జడ్పీహెచ్ఎస్ విద్యార్థి కె.సందీప్ ప్రథమ, జి.వేమవరం విద్యార్థి వీవీవీ గోపాలకృష్ణ, సమనస బీసీడబ్ల్యూఆర్ఎస్ విద్యార్థి ఎస్.స్పర్షన్‌రాజు తృతయస్థానం సాధించాడు. బాలికల విభాగంలో ఈతకోట జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని పి.శ్రావ్య ప్రథమ, కుందూరు విద్యార్థిని కేఎల్ ప్రియ ద్వితీయ, రామరాజులంక విద్యార్థిని ఎం.వైష్ణవి తృతీయ స్థానం సాధించారు. 800 మీటర్ల పరుగు పందెంలో బట్టేలంక జడ్పీహెచ్ఎస్ విద్యార్థి కె.మోహన్ బాలుర విభాగంలో ప్రథమ, సమనస విద్యార్థి పి.సత్యనారాయణ ద్వితీయ, పుల్లేటికుర్రు విద్యార్థి కె.మనోజ్ తృతీయ స్థానం సాధించారు. బాలికల విభాగంలో భైరవపాలెం విద్యార్థిని సీహెచ్ చిరుహాసిని ప్రథమ, సీహెచ్ హర్షవర్ధని (పుల్లేటికుర్రు) ద్వితీయ, జి.భార్గవి(బట్టేలంక) తృతీయస్థానం సాధించారు. బాలుర విభాగం లాంగ్‌జంప్‌లో బి.ధోనేశ్వర్ (అంబాజీపేట), ఎంఎల్ నగేష్ (ముమ్మిడివరం), డి.మనోజ్‌కుమార్ (జీవీపుంత), బాలికల విభాగంలో జి.కుందపలక్ష్మీప్రియ (కుందూరు), ఎన్.చిన్నారి(కాట్రేనికోన), జె.లక్ష్మీప్రసన్న (ముమ్మిడివరం) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. షాట్‌పుట్ బాలుర విభాగంలో జి.వినయ్ (వెల్ల), ఎంఏ వీరబాబు(లొల్ల), జి.వంశీ (గోడి), బాలికల విభాగంలో జి.రక్షిత (దేవగుప్తం), జె.లక్ష్మీప్రసన్న (ముమ్మిడివరం), సీహెచ్ అనూష (మెర్లపాలెం) వరుస స్థానాలు సాధించారు.

అంతర్వేది కల్యాణోత్సవాలపై సమీక్ష

అమలాపురం టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి 4 నుంచి 13వ తేదీ వరకు జరిగే అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలకు ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ స్వామివారి తిరు కల్యాణోత్సవం, రథోత్సవం, స్వామివారి చక్రస్నానం, హంస వాహనంపై తెప్పోత్సవ కార్యక్రమాలకు పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. దేవదాయ శాఖ అధికారులు జిల్లా యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుని పనులు చేపట్టాలని సూచించారు. ప్రధానంగా పారిశుధ్యం, తాగునీరు, టాయిలెట్లు, పార్కింగ్, రవాణా, భక్తుల దర్శనం తదితర ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. మెరైన్, సివిల్ పోలీసులు సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. భక్తుల సౌకర్యార్థం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కల్యాణోత్సవాల్లో దుకాణాల్లో కల్తీ పదార్థాలు విక్రయించకుండా తూనికలు, కొలతలు, ఫుడ్ క్వాలిటీ అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రతీరోజు ఉత్సవ ఈవెంట్లు నిర్వహించిన తీరు వివరాలను ఆర్డీవో కె.మాధవి అదేరోజు సాయంత్రం మీడియాకు వివరిస్తారన్నారు. జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి మాట్లాడుతూ కొత్తపేట ఆర్డీవో పర్యవేక్షించాలన్నారు. ప్రధాన కమాండ్ కంట్రోల్ రూమ్ దేవస్థానంలోను, మినీ కమాండ్ కంట్రోల్ రూమ్ బీచ్ వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక ఆదేశాలను జారీ చేశారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు మాట్లాడుతూ అధికారులు ఉత్సవ నిర్వహణ తీరు పట్ల తమకున్న సందేహాలను ముందుగానే నివృత్తి చేసుకుని సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవోలు పి.శ్రీకర్, డి.అఖిల, కె.మాధవి, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్లకు రిజర్వేషన్లు ఖరారు

మహిళలకు 50 శాతం తప్పనిసరి..

మండపేట జనవరి 23(ఆంధ్రజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డుల్లోని (ఏఎంసీ) చైర్మన్ నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ తప్పనిసరి చేస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో 9 వరకు వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. జనరల్‌కు 50 శాతం, బీసీలకు 25 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, మైనార్టీలకు 4 శాతం చొప్పన రిజర్వేషన్లను కేటాయించారు. జిల్లాలో ఉన్న 9 కమిటీల్లో సగం మహిళలకు దక్కనున్నాయి. ఇప్పటికే పదవుల కోసం నేతలు పైరవీలు మొదలుపెట్టారు. జిల్లాలో మార్కెట్ యార్డులకు సంబంధించి చైర్మన్ పదవులు రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. మండపేట బీసీ జనరల్, ముమ్మిడివరం ఓసీ జనరల్, అల్లవరం ఓసీ జనరల్ మహిళ, రాజోలు బీసీ మహిళ, కొత్తపేట బీసీ జనరల్, నగరం, ఎస్సీ మహిళ, ఆలమూరు ఓసీ మహిళ, రామచంద్రపురం, ఓసీ జనరల్, అంబాజీపేట ఓసీ జనరల్‌కు కేటాయించారు. దీంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు ఆశించే వారి సంఖ్య పెరిగింది. ఇప్పటికే ఆశావహులు జాబితాలు సిద్ధం చేయగా ప్రస్తుతం రిజర్వేషన్ అమలు కావటంతో జాబితాలు మారే అవకాశాలు ఉన్నాయి.

ఎన్నికల అధికారులకు అవార్డులు

అమలాపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ముగ్గురికి అవార్డులు లభించాయి. ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ నెల 25న జరిగే కార్యక్రమంలో 2024 సంవత్సరానికి సంబంధించి బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డుకు ఎంపికైనవారి వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట తహశీల్దార్ ఏఈఆర్వోగా పని చేసినందుకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డుకు ఎంపికయ్యారు. అదే విధంగా రాజోలు నియోజకవర్గ పరిధిలో పీఎస్ నంబరు 175లో బీఎల్వోగా పనిచేసిన ఎ.తరుణ్‌రాజు, మండపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పీఎస్ నంబరు 221లో బీఎల్వోగా పనిచేసిన గన్నవరపు ఉమామహేశ్వరరావులు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. ఈ నెల 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవంలో వీరికి అవార్డులను అందించనున్నారు.



కాకినాడలో ఓ దుకాణంలో సామగ్రి

ఇప్పుడంతా సెకండ్ సేల్‌దే హవా
పాత ఫర్నీచర్‌కు పెరుగుతున్న గిరాకీ
కాకినాడలో పలు షాపులు
తక్కువ రేట్లకు సామగ్రి వస్తుండడంతో
మధ్యతరగతి ప్రజల ఆసక్తి..

ఒకప్పుడు పాత సామాన్లు కొంటామంటూ పలువురు చిల్లర వ్యాపారస్తులు నగరాలు, పట్టణాలు, పల్లెల్లో రోడ్లపై తారసపడేవారు. వారికి మన ఇంట్లో ఉపయోగ పడని వస్తువులను ఎంతో కొంతకి అమ్మేసేవాళ్లం. కొనుగోలు చేసిన వాటిని వారు వేరే దుకాణంలో అమ్ముకునే వారు. ఇప్పుడు ఆ చిల్లర వ్యాపారం రోడ్లపై కనిపించడంలేదు. అది కాస్తా ఓ మెగా వ్యాపారంగా రూపాంతరం చెందింది. ఈ తరహా పాత సామాన్లు అమ్మే దుకాణాలు కాకినాడ మెయిన్‌రోడ్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా ఉండేవి. ప్రస్తుతం నగరంలో విరివిగా ఈ దుకాణాలు ఏర్పాటు చేశారు.

సెకండ్స్ మార్కెట్

ఇచ్చట దొరుకుతాయి అన్నీ చవకగా..



పాత సోఫా సెట్లు

కార్పొరేషన్ (కాకినాడ), (ఆంధ్రజ్యోతి):



మధ్య తరగతికి ఆసరా

ప్రస్తుత పరిస్థితుల్లో ఆకాశాన్ని అంటుతున్న పర్నీచర్, ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు చూసి మధ్య తరగతి జీవుడు వాటి జోలికి వెళ్లడం లేదు. ఇటువంటి వారికోసం 2001లో కాకినాడలో పాత వస్తువులు అమ్మకాలు, కొనుగోళ్ల దుకాణాలు వెలిశాయి. వీటి ఏర్పాటుతో మధ్య తరగతి వారికి ఆసరా లభించినట్లయింది. ఎక్కువ రేట్లు పెట్టి ఇంట్లో సామగ్రిని కొనలేని వారు చాలా మంది ఉంటారు. వారికి ఈ షాపులు చాలా బాగా ఉపయోగపడుతున్నాయి.. దీంతో వాటికి ఆదరణ పెరుగుతోంది..

దొరికే వస్తువులివి..

పాత పర్నీచర్ దుకాణాల్లో కుర్చీలు, డబుల్ కాట్ మంచాలు, డైనింగ్ టేబుళ్లు, దివానా కాట్లు, టీవీలు, వాషింగ్ మెషిన్లు, ఫ్రిజ్లు, మహారాజా కుర్చీలు, బీరువాలు, బల్లలు, ఇలా ఒకటేమిటి బెడ్‌రూమ్ నుంచి వంట గదిలో పెట్టుకునే వస్తువుల వరకు సరసమైన ధరలకు ఇక్కడ దొరుకుతాయి. సాయంత్రం ఆరు నుంచి ఈ దుకాణాలు కిటకిటలాడతాయి.

టేకు వస్తువులు..

గతంలో టేకు కర్రతో తయారు చేసిన వస్తువులు కాస్త అందుబాటు ధరల్లో వచ్చేవి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్యులు కొనుక్కోలేని విధంగా ధరలు పెరిగాయి. గతంలో టేకుతో చేయించుకున్న పాత పర్నీచర్ సామాన్యులకు సెకండ్ హ్యాండ్ దుకాణాల్లో అందుబాటు ధరల్లో లభిస్తున్నాయి.

కొత్త వాటితో పోలిస్తే..

మార్కెట్‌లో కొత్త ఐరన్ బీరువా రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు మోడల్‌ను బట్టి ధర ఉంటుంది. ఇదే సెకండ్ హ్యాండ్ దుకాణాల్లో రూ.6 వేల నుంచి రూ.12 వేల వరకు ఉంటుంది.ఫ్రిజ్ కొత్తది రూ.15 వేలు నుంచి రూ.30 వేలు, రూ.50 వేలు, లక్ష రూపాయిల వరకు ఉంటే ఇక్కడ పాతవి మోడల్ బట్టి సైజును బట్టి రూ.6 వేల నుంచి లభ్యమవుతాయి.

రూ.1500కే టీపాయ్

టీపాయ్‌లు సైజులను బట్టి కొత్తవి రూ.2,500 నుంచి రూ.10వేల వరకు ఉంటాయి. ఈ షాపుల్లో రూ.1500 నుంచి రూ.3 వేల లోపు దొరుకుతున్నాయి.సింగిల్ కాట్ మంచాలు కొత్త వాటి ధర రూ.7 వేల నుంచి రూ.15 వేల వరకు ధరల్లో ఉంటాయి. కానీ ఇక్కడ రూ.5వేల నుంచి రూ.7 వేల వరకు లభ్యమవుతున్నాయి.టీవీలు, వాషింగ్ మిషన్లు, వివిధ రకాల గృహోపకరణ వస్తువులు కొత్తవాటి ధరల్లో సగానికి పైగా తక్కువ ధరకు ఈ షాపుల్లో విక్రయిస్తున్నారు.





భలే మంచు రోజు

కాకినాడ జిల్లా తుని వద్ద జాతీయ రహదారిపై మంచు కురుస్తున్న దృశ్యం





కాకినాడ జిల్లా తుని వద్ద జాతీయ రహదారిని మంచు దుప్పటి కప్పేసింది.. ఆ దృశ్యాలు మనోహరంగా కనిపించాయి. పొద్దు పొడిచే వేళ ఈ సుందర దృశ్యాలు వాహనదారులను ఆకట్టుకున్నాయి. గత నాలుగు రోజులుగా మంచు తీవ్రత ఎక్కువగా ఉంది. ఉదయం తొమ్మిది అవుతున్నా మంచు తెరలు అలానే ఉంటున్నాయి. జాతీయ రహదారితో పాటుగా గ్రామీణ రోడ్లలో వాహనదారులు, బాటసారులు లైట్ల వెలుగుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. మెట్టలో మంచు అందాలను ఆస్వాదిస్తూ జాతీయ రహదారిపై వాహనదారులు సెల్ఫీలు దిగుతున్నారు...

● తుని రూరల్(ఆంధ్రజ్యోతి):

తుని రూరల్ మండలంలో ఉదయం తొమ్మిది గంటలకు మంచు తెరలు



వివేకానందుడి రచనలు ఆదర్శం

- సీబీఐ పూర్వపు జేడీ వీవీ లక్ష్మీనారాయణ
- అనపర్తి శ్రీరామకృష్ణా సేవా సమితి ఆధ్వర్యంలో జయంత్యుత్సవాలు
- నలుగురికి జీవన సాఫల్య పురస్కారాలు

అనపర్తి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): సమాజానికి స్వామి వివేకానందుడి రచనలు ఆదర్శనీయమని, దీన్ని ప్రతిఒక్కరూ ఆచరించాలని సీబీఐ పూర్వపు జేడీ వీవీ లక్ష్మీనారాయణ కొనియాడారు. అనపర్తిలోని శ్రీరామకృష్ణా సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం వివేకానందుని జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక వివేకానంద సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పలువురు ప్రముఖులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గాల్లోకి బెలూన్లు వదిలిపెట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత దుప్పలపూడిలోని ఆర్‌వీఆర్ కన్వెన్షన్ హాలులో సమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగినన సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానందుని భావజాలాన్ని అలవరచుకోవాలని సూచించారు. స్వామి పురస్కార గ్రహీత, ఆధ్యాత్మికవేత్త రాధా మనోహర దాస్ మాట్లాడుతూ వివేకానందుడి చికాగాలోని ప్రసంగం దేశ, విదేశాలలో ఆయనకు కీర్తి ప్రతిష్ఠలు తెచ్చి పెట్టాయన్నారు. జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ లక్ష్యం ఎంతో అవసరమన్నారు.



అనపర్తిలో గాల్లోకి బెలూన్లు వదలి వివేకానందుడి జయంత్యుత్సవాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

మరో పురస్కార గ్రహీత మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ మాతృభాషపై ప్రతి ఒక్కరూ ప్రేమను కలిగి ఉండాలన్నారు. అనంతరం పురస్కార గ్రహీత, చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్, మరో పురస్కార గ్రహీత ఏపీ నీటిపారుదల శాఖ సలహాదారు నాగినేని కన్నయ్య నాయుడు మాట్లాడారు. తర్వాత వివేకానంద జీవన సాఫల్య పురస్కారాలకు ఎంపికైన మండలి బుద్ధ ప్రసాద్, సీఎస్ రంగరాజన్, నాగినేని కన్నయ్య నాయుడుకు స్వామి వివేకానంద ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపికైన రాధా మనోహర దాస్‌కు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, రాజమండ్రి రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ చేతుల మీదుగా అందజేశారు. దీనిలో భాగంగా ఒక్కొక్కరికీ రూ. 25 వేల నగదు పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు సబ్బెళ్ల అమ్మిరెడ్డి, మేడపాటి రామలింగారెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యుడు ఎం. దుర్గాప్రసాద్, సమితి ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



దుప్పలపూడిలో పురస్కారాలను అందజేస్తున్న దృశ్యం



జేఎన్‌టీయూకే ఆవరణలో చేతిరాతలో పాల్గొన్న విద్యార్థులు




‘ఆదిత్య’ విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ మారథాన్

- ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు
- ఐదు నిమిషాల వ్యవధిలో నేతాజీ జీవిత చరిత్రను కర్సీవ్ చేతిరాతతో రాసిన విద్యార్థులు



ట్రోఫీ, ధ్రువీకరణ పత్రాన్ని డైరెక్టర్ శృతిరెడ్డికి అందజేస్తున్న ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు

జేఎన్టీయూకే, జనవరి 23(ఆంధ్రజ్యోతి): కాకినాడ జేఎన్టీయూకే ప్రాంగణంలో అలూమ్ని ఆడిటోరియం లాన్‌లో గురువారం 2,200 మంది ఆదిత్య విద్యార్థులతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి, జాతీయ చేతిరాత దినోత్సవాన్ని పురస్కరించుకుని నేతాజీ జీవితచరిత్రను విద్యార్థులు ఐదు నిమిషాల వ్యవధిలో కర్సీవ్ చేతిరాతతో రాశారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య డైరెక్టర్ ఎస్.శృతిరెడ్డి అధ్యక్షత వహించగా చైర్మన్ ఎన్.శేషారెడ్డి సమక్షంలో ఇండియాబుక్‌ఆఫ్‌రికార్డ్స్ ఎగ్జిక్యూటివ్ దిలీప్ పాత్రో, సద్గురు అకాడమీ చైర్మన్ మహాలక్ష్మి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 3వ అదనపు జిల్లా జడ్జి పి.కమలా దేవి, ముఖ్యఅతిథిగాను ఇన్‌చార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ గౌరవ అతిథిగాను, గాయకులు కె.యశస్వి ప్రత్యేక అతిథిగాను పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శేషారెడ్డి మాట్లాడుతూ నేతాజీ వంటి మహనీయుని జీవిత చరిత్రను విద్యార్థులు కలిసి రాయడం చాలాగొప్ప విషయమన్నారు. జడ్జి కమలాదేవి మాట్లాడుతూ విద్యార్థులు చక్కని చేతి రాతతో అద్భుతమైన నైపుణ్యాభివృద్ధిని సాధించారన్నారు. అనంతరం వీసీ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమానికి జేఎన్టీయూకే వేదిక కావడం తమకు గర్వంగా ఉందన్నారు. దిలీప్‌పాత్రో విద్యార్థుల అద్భుతమైన చేతి రాత నైపుణ్యం దృష్ట్యా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు కల్పించినట్లు ప్రకటించారు. అనంతరం సంబంధిత పతకం, ట్రోఫీ, ప్రతిభాపత్రాలను డైరెక్టర్ శృతిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసా పత్రాలను ప్రదానం చేయగా విద్యార్థులు జాతీయ పతాకం ఆకారంలో వివిధ రంగుల దుస్తులతో కూర్చుని చేతిరాత మారథాన్‌లో పాల్గొనడం అందరినీ ఆకర్షించింది. కార్యక్రమంలో ఆదిత్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, వైస్‌ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జాతీయపతాకం ఆకారంలో రంగుల దుస్తులతో కూర్చున్న విద్యార్థులు



రెండో రోజు జేఈఈ మెయిన్స్ పరీక్షకు 1178 మంది హాజరు

● రెండు కేంద్రాల్లో .. రెండు సెషన్లలో నిర్వహణ

కాకినాడ రూరల్, జనవరి 23, (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్ పరీక్షలు రెండోరోజైన గురువారం కాకినాడలోని రెండు కేంద్రాల్లో రెండు సెషన్లలో ప్రశాంతంగా జరిగాయి. స్థానిక అచ్యుతాపురం రైల్వే గేటు సమీపంలోని ఐయాన్ డిజిటల్ జోన్, రూరల్‌లోని రాయుడుపాలెంలో గల సాఫ్ట్ టెక్నాలజీస్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఆరు వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించారు. మొత్తం 1211 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 1178 మంది మాత్రమే హాజరైనట్టు కేంద్రాల ప్రతినిధి తెలిపారు. 33 మంది పరీక్షకు రాలేదన్నారు. శుక్రవారం కూడా పరీక్షలు కొనసాగుతాయన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 22,500 మినీ గోకులాలు

- ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రత్యేక అధికారి డాక్టర్ రాధాకృష్ణమూర్తి

పి.గన్నవరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా 22,500 మినీ గోకులాలు మంజూరు చేశామని పశు ఆరోగ్య శిబిరాల ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రత్యేక అధికారి డాక్టర్ కె.రాధాకృష్ణమూర్తి తెలిపారు. ఇప్పటి వరకు 75 శాతం షెడ్లు పూర్తయ్యాయని, మిగిలినవి కూడా త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం నాగుల్లంకలో గురువారం ఏర్పాటు చేసిన పశుఆరోగ్య శిబిరం, లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2.50 కోట్లతో పశుబీమా కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 62,500 పశువుల వరకు బీమా చేయించుకోవచ్చునని తెలిపారు. రైతు రూ. 400 చెల్లిస్తే ప్రభుత్వం రూ. 700 చెల్లించి పశువుకు బీమా చేస్తుందని తెలిపారు. 50 సెంట్ల భూమి కలిగిన ప్రతి పాడి రైతుకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాసం కోసం రూ.32,500 అందిస్తున్నామని తెలిపారు. ఉప సంచాలకుడు డాక్టర్ కె.మూర్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శైలేజ్ (పశుగ్రాసం)కు సంబంధించి ఐదు యూనిట్లు మంజూరయ్యాయని, గ్రూపులుగా ఏర్పడి చేసుకుంటే పశుగ్రాసానికి కొరత ఉండదన్నారు. సహాయ సంచాలకుడు డాక్టర్ ఎల్.విజయరెడ్డి మాట్లాడుతూ నాలుగు నెలలకొకసారి నులి పురుగు మందులు ఇవ్వాలని, తద్వారా కొన్ని వ్యాధులు నివారించవచ్చునని తెలిపారు. అనంతరం లేగదూడల ప్రదర్శనలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన పాడి రైతులకు బహుమతులను అందజేశారు. సర్పంచ్ యల్లమిల్లి కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, డీఎల్‌డీఏ డాక్టర్ కళ్యాణి, పశువైద్యాధికారులు పి.కిరణ్ చైతన్య, డాక్టర్ డి.మాధురి, సిబ్బంది రాజు, నాయకులు, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.



లేగదూడలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి రాధాకృష్ణమూర్తి

మాధవాయిపాలెం రేవు పాట ప్రారంభ ధర రూ.3.13 కోట్లు

నరసాపురం రూరల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మాధవాయిపాలెం-సఖినేటిపల్లి రేవు పాట ప్రారంభ ధర రూ.3.13 కోట్లుగా జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది. గురువారం మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీపీ సోని అధ్యక్షతన సమావేశమైన కమిటీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి పాట ప్రారంభ ధరపై చర్చించింది. మూడేళ్ల ఆదాయాన్ని సగటు కట్టి ప్రారంభధరను నిర్ణయించినట్లు ఎంపీ డీవో రామకృష్ణంరాజు కమిటీకి తెలిపారు. దీనిని జిల్లా అధికారులకు నివేదించి, అనుమతి రాగానే నోటిఫికేషన్ ఇచ్చి మార్చిలో వేలం నిర్వహించాలని తీర్మానించారు. ఎంపీపీ మల్లికార్జున్, జెడ్పీటీసీ రాధకృష్ణ, ఈవోపీఆర్డీ నాగేంద్ర, సూపరింటెండెంట్ వీరభద్రరావు, సిబ్బంది సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అర్ధరాత్రి ఘోర ప్రమాదం







రాజమహేంద్రవరం సమీపంలోని గామన్ బ్రిడ్జి రోడ్డులో కాతేరు దగ్గర అర్ధరాత్రి బోల్తాకొట్టిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సును క్రేన్ సాయంతో రోడ్డు పక్కన నిలబెట్టిన దృశ్యం, బస్సునుంచి చెల్లాచెదురుగా పడిన బెడ్లు, సీట్లు

- గామన్ బ్రిడ్జి రోడ్డులో కాతేరు వద్ద కావేరీ ట్రావెల్స్ బస్సు బోల్తా
- యువతి మృతి.. ముగ్గురికి తీవ్రగాయాలు.. 17మందికి గాయాలు
- డైవర్షన్ చూసి రాంగ్ రూటులోకి వెళ్లిన బస్సు.. ఎదురుగా వచ్చిన స్కూటీ
- పల్టీకొట్టి 200మీటర్లు రోడ్డుపై దూసుకుపోయిన బస్సు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు-కాతేరు మధ్యలో గామన్ బ్రిడ్జి రోడ్డులో గురువారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో కావేరి ట్రావెల్స్ బస్సు రాంగ్ రూట్‌లోకి వెళ్లి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో విశాఖపట్నం మద్దెలపాలేనికి చెందిన కోనా హోమిని కళ్యాణి(21) అక్కడికక్కడే మృతిచెందింది. మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా, 17మందికి కాళ్లు, చేతులు విరిగాయి. గాయపడిన వారంతా విశాఖపట్నానికి చెందిన యువతే. వీరంతా ఉద్యోగాల ఇంటర్వ్యూల కోసం హైదరాబాద్ బయలుదేరినట్టు చెబుతున్నారు.

బస్సు కింద నలిగిపోయి..

ప్రమాద సమయంలో బస్సు బోల్తా కొట్టి రోడ్డును ఈడ్చుకుంటూ వెళ్తున్న సమయంలో బస్సులో ఉన్న యువతి హోమిని కళ్యాణి బయటపడిపోయి బస్సు కింద నలిగి మరణించింది. ఆమె స్నేహితురాలు విశాఖపట్నానికి చెందిన దీక్షితకు తుంటి ఎముకు విరిగిపోయి తీవ్రంగా గాయపడింది. కాగా, మృతురాలు కల్యాణి విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనలియర్ చదువుతోంది. క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగానికి ఎంపికై హైదరాబాద్ వెళ్తున్నట్టు సమాచారం.

ప్రమాదం జరిగిందిలా..

బుధవారం రాత్రి పది గంట సమయంలో విశాఖపట్నంలో కావేరి ట్రావెల్స్ బస్సు బయలుదేరింది. అన్నవరంవద్ద కొంతమందిని ఎక్కించుకున్నారు. అర్ధరాత్రి 12:30 గంటల సమయం దాటేసరికి తూర్పుగోదావరి జిల్లా దివాన్‌చెరువు జీరో పాయింట్ నుంచి గామన్ బ్రిడ్జి రోడ్డులోకి మళ్లింది. వేగంగా వస్తున్న బస్సు కొంతమూరు దాటి కాతేరు గ్రామ పరిధిలో గామన్ రోడ్డులోకి వచ్చేసరికి యాంటీ వేలోకి ప్రవేశించే క్రమంలో మలుపు తిప్పుతుండగా ఎదురుగా ఒక స్కూటీ వచ్చింది. దాన్ని తప్పించే క్రమంలో డ్రైవర్ బస్సును ఎడమ వైపునకు మళ్లించడంతో డివైడర్ పైకి బస్సు ఎడమ వైపు టైర్ ఎక్కింది. దీంతో బస్సు గాలిలో లేచి బోల్తా కొట్టి 200 మీటర్లు దూసుకుపోయినట్టు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే బస్సులో బెడ్‌లు, సీట్లు తునాతునకలై బయటకు వచ్చేశాయి. లోపలనుంచి ఆర్తనాదాలు వినిపించడంతో స్థానికులు స్పందించి సెల్‌ఫోన్ల లైట్ల వెలుగులో బస్సు వెనుక అత్యవసర ద్వారాన్ని పగులగొట్టి బయటకు తీశారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. త్రీటౌన్ సీఐ అప్పారావు, పోలీసులు క్షతగాత్రులను 108 అంబులెన్సులో రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కోనా హోమిని కళ్యాణి మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ఈ సంఘటన జరిగినప్పుడు డ్రైవింగ్‌లో ఉన్న డ్రైవర్ మల్లేశ్వరరావు కొద్దిగా మద్యం సేవించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అతడు పరారీలో ఉన్నాడు. రెండో డ్రైవర్ గాయపడి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ప్రమాదానికి కారణం.. ఆ నిర్లక్ష్యమేనా?

గామన్‌రోడ్డులో బస్సు బోల్తా ఘటనకు పాత్ సంస్థ వారే కారణమనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఆ రోడ్డు నిర్వహణ బాధ్యతలు తీసుకున్న పాత్ సంస్థ రహదారి మరమ్మతులు చేపట్టింది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో బుధవారం జంక్షన్ వద్ద రోడ్డు డైవర్షన్ బోర్డు పెట్టి.. డివైడింగ్ ఫైబర్ ఇండికేటర్స్ పెట్టి పనిపూర్తయినా వాటిని తొలగించలేదు. దీంతో బస్సు డ్రైవర్ రోడ్డు డైవర్షన్ చూసి కంట్రోల్ చేసి మలుపు తిప్పే క్రమంలో బస్సు బోల్తా కొట్టినట్టు స్థానికులు చెప్తున్నారు. ఇదే రోడ్డులో 500 మీటర్ల దూరంలో ఆగిఉన్న లారీని మరో లారీ ఢీకొట్టింది. ఇది కూడా అర్ధరాత్రే జరిగింది. రవాణాఅధికారులు పరిస్థితిని పరిశీలించి కలెక్టర్‌కు నివేదిక ఇచ్చి నట్టు తెలిసింది. రాజమహేంద్రవరం త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

చిన్నకుమార్తె దుర్మరణంతో తల్లడిల్లిన తల్లి హృదయం

- విశాఖ యువతి దుర్మరణంతో పెద్ద కుమార్తెను పట్టుకుని తల్లి రోదన
- జీజీహెచ్‌లో పోస్టుమార్టం.. కుటుంబీకులకు అప్పగింత

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): గామన్ బిడ్జిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడిన సంఘటనలో చిన్నకుమార్తె దుర్మరణం పాలవడంతో పెద్దకుమార్తెను పట్టుకుని తల్లి కోన లక్ష్మి రోధిస్తున్న తీరు అక్కడున్న వారిని కలచివేసింది. మరోపక్క తండ్రి రాఘవదాసు తన దుఃఖాన్ని గుండెల్లోనే అణచుకుని బాధను దిగమింగుకోవడం ఆవేదన కలిగించింది. రాజమహేంద్రవరం జీజీహెచ్ పోలీస్ అవుట్‌పోస్టు వద్ద గురువారం ఈ హృదయ విదారకమైన దృశ్యం కళ్లు చెమర్చేలా చేసింది. గామన్ బ్రిడ్జిపై బుధవారం అర్ధరాత్రి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తాపడిన సంఘటనలో కోన హోమినీ కల్యాణి(21) దుర్మరణం చెందింది. కల్యాణి తండ్రి రాఘవదాసు విశాఖపట్నం రైల్వేలో ఉద్యోగం చేస్తుండగా వీరు మర్రిపాలెంలో నివాసం ఉంటారు. రాఘవదాసుకు ఇద్దరు కుమార్తెలు కాగా వారిలో చిన్న కుమార్తె మృతురాలు కల్యాణి. ఆమె విశాఖ విజ్ఞాన్ విద్యాసంస్థల్లో బీటెక్ ఫైనలియర్ చదువుతూ సాఫ్టవేర్ ఉద్యోగం నిమిత్తం హైదరాబాద్ వెళ్తూ ప్రమాదానికి గురై మరణించింది. కాగా జిల్లా రవాణా అధికారి సురేష్ జీజీహెచ్‌లో క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించి ప్రాథమిక నివేదికను కలెక్టర్‌కు అందించామని వెల్లడించారు.

- జీజీహెచ్‌లో ప్రాథమిక చికిత్స

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద దుర్ఘటనలో కొంతమందికి కాళ్లు, చేతులు విరిగాయి. వీరికి రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో చికిత్స అందించారు. నెల్లిమర్లకు చెందిన సంతోష్, గాజువాకకు చెందిన కె.ఫాతిమాబేగం, తునికి చెందిన పి.రాజ్యలక్ష్మి, అన్నవరానికి చెందిన కె.దేవిలకు ఫ్రాక్చర్లు అయ్యాయి. ఆర్థోపెడిక్ విభాగంలో వీళ్లకు కట్లు కట్టి వార్డుకు తరలించారు. కుటుంబసభ్యులు రావడంతో వీరిలో తెల్లవారుజామున కొందరు, ఉదయం మరికొందరు సొంతూళ్లకు వెళ్లిపోయారు.



రాజమహేంద్రవరంలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు



విలపిస్తున్న మృతురాలు కల్యాణి తండ్రి, బంధువులు

జీజీహెచ్‌లో చికిత్స

జీజీహెచ్(కాకినాడ), జనవరి 23(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం జీజీహెచ్ నుంచి గురువారం తెల్లవారు జామున కాకినాడ జీజీహెచ్‌కు తరలించిన క్షతగాత్రులకు ప్రత్యేక చికిత్స అందుతోంది. వివరాలిలా ఉన్నాయి. రాజమహేంద్రవరం శివారులో బుధవారం అర్ధరాత్రి ట్రావెల్స్ బస్సు తిరగబడ్డ ఘటనలో తీవ్ర గాయాలపాలైన శ్రీకాకుళానికి చెందిన చెల్లూరి కోటేశ్వరరావు, తలియ ధనలక్ష్మి, రేణుకలను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. రేణుకను ఆమె కుటుంబసభ్యులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా మిగతా ఇద్దరికీ జీజీహెచ్‌లో చికిత్స చేస్తున్నారు. ఇంకా వారిని పరిశీలనలో ఉంచినట్లు జీజీహెచ్ వైద్యులు తెలిపారు.



డైవర్షన్ కోసం వినియోగించిన ఫైబర్ పరికరాలను రోడ్డు పక్కకు నెట్టివేసిన దృశ్యం

ఐదు అడుగుల కొండచిలువ హతం



కపిలేశ్వరపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మాచర కొత్తకాలనీలో భారీ కొండచిలువను స్థానికులు గురువారం హతమార్చారు. సుమారు ఐదడుగులు పైబడి ఉండడంతో కాలనీ వాసులు బెంబేలెత్తిపోయారు. ఈ వీధిలో తుప్పలు, పొదలు, పేరుకుపోయి ఉండడం, విద్యుత్ సౌకర్యం కూడా లేకపోవడంతో ప్రతి రోజూ విషసర్పాలు సంచరిస్తున్నాయి. దీంతో భయం గుప్పెట్లో బతకాల్సి వస్తోందని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించాలని వారంతా కోరుతున్నారు.



మాచరలో హతమార్చిన భారీ కొండచిలువ

మద్యం కేసులో.. మాజీ ఎమ్మెల్యే అనుచరుడి అరెస్టు

ఐ.పోలవరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మద్యం కేసులో వైసీపీ నాయకుడు, ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ ప్రధాన అనుచరుడు, యానానికి చెందిన కాటంశెట్టి రామ్మూర్తిని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. గత ఎన్నికల సమయంలో పశువుల్లంక రొయ్యల చెరువు వద్ద భారీగా నిల్వ చేసిన మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు రామ్మూర్తిని అరెస్టు చేశారు. ఎస్ఐ ఆర్.మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ముమ్మిడివరం కోర్టులో హాజరుపరిచారు.



బూడిదైన కోళ్ల ఫారాలు

రెండు కోళ్లఫారాలు దగ్ధం

- రూ.నాలుగు లక్షల ఆస్తినష్టం

గోకవరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): అచ్యుతాపురంలో గురువారం రెండు కోళ్ల ఫారాలు కాలి బూడిదయ్యాయి. గ్రామానికి చెందిన నల్లల వెంకన్నబాబువిగా గుర్తించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణమని బాధితుడు వెంకన్నబాబు పేర్కొన్నాడు. సమీపంలో ఉన్న గుమ్మళ్ళదొడ్డి హెచ్‌పీసీఎల్ ఆయిల్ ప్లాంట్, రాజమహేంద్రవరం అగ్ని మాపక కేంద్రం నుంచి రెండు ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను అదుపులోకి తేవడంతో పెను ప్రమాదం తప్పింది. సుమారు రూ. నాలుగు లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్టు అంచనా. ప్రభుత్వం తనను అన్నివిధాలా ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

దశ తిరిగినట్టే!

- రూ.271.43కోట్లతో రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ ఆధునికీకరణ
- ప్రధాన స్టేషన్, పార్కింగ్, కమర్షియల్ కాంప్లెక్స్‌లతో అందమైన లుక్
- నిధులు మంజూరు చేసిన కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ



రాజమహేంద్రవరం నూతన రైల్వేస్టేషన్ నమూనా చిత్రం

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు వాణిజ్య కేంద్ర బిందువైన రాజమహేంద్రవరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కేంద్రప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. లక్షలాదిమంది ప్రయాణికులకు సేవలందిస్తున్న రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌ను ఆధునికీకరించేందుకు రైల్వే మంత్రిత్వశాఖ రూ271.43కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో ప్రస్తుతం ఉన్న ప్రధాన రైల్వే స్టేషన్ భవనాలను, పార్కింగ్ ప్రదేశాలను, కమర్షియల్ భవనాలను నిర్మించనున్నారు. దీనికి సంబంధించిన బ్లూప్రింట్‌ను రైల్వేశాఖ విడుదల చేసింది.

- ఆధునికీకరణ పనులు ఇవే..

ఇందులోభాగంగా స్టేషన్ వెస్ట్ సైడ్‌లో గ్రౌండ్ ప్లస్‌త్రీ స్టేషన్ భవనాలు ప్రయాణికులకు సౌకర్యవంగా నిర్మిస్తారు. ఈస్ట్ సైడ్‌లో గ్రౌండ్ ప్లస్ 5 స్టేషన్ భవనాన్ని నిర్మిస్తారు. అందులోనే కమర్షియల్‌కు కేటాయింపులు ఉంటుంది. ప్లాట్ ఫాం అప్‌గ్రేడ్‌కు సంబంధించి పూర్తిగా సీవోపీఎస్ ఉంటుంది. 17 ఎస్కలేటర్లు, ఏడు లిఫ్ట్‌లతో ప్రయాణికులకు సౌకర్యవంతంగా నిర్మిస్తారు. పార్కింగ్ సదుపాయాల విషయానికి వస్తే నాలుగు పార్కింగ్ ప్రదేశాలను అభివృద్ధి చేశారు. ఈ పార్కింగ్ ప్రదేశాల్లో 300కార్లు నిలుపుదల చేసేలా నిర్మాణాలు చేస్తారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా నిర్మాణాలు ప్లాన్ చేశారు. రూఫ్ ప్లాజా విషయానికి వస్తే 24 మీటర్ల వైడ్, 110 మీటర్లు పొడవుగల రూఫ్ ప్లాజ్ నిర్మాణం చేసి రిటైల్ అవుట్‌లెట్స్‌ను ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించేలా ప్లాన్‌ను రూపొందించారు. రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఆరుమీటర్లు వైడ్ నిర్మించి స్టేషన్ ప్లాట్‌ఫామ్ టూ అవుట్ సైడ్‌కి కనెక్ట్ చేస్తారు. భవిష్యత్తు విస్తరణలో అడిషనల్ ప్లాట్‌ఫామ్‌లు తూర్పు వైపు పెంచుతారు. మల్టీలెవల్ కార్ పార్కింగ్ కూడా నిర్మించనున్నట్లు ఎస్సీ రైల్వే డీఆర్ఎం ఎ.పాటిల్ నరేంద్ర తెలిపారు.

జలవిద్యుత్ కేంద్రం వద్ద నూతన యూనిట్ల పరిశీలన



అండర్ గ్రౌండ్ టన్నల్ పనులను పరిశీలిస్తున్న ఏపీ జెన్‌కో హైడల్ డైరెక్టర్

మోతుగూడెం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెం పరిధిలో ఉన్న పొల్లూరు జల విద్యుత్ కేంద్రం వద్ద కొత్తగా నిర్మించబోయే 5, 6 యూనిట్లను ఏపీ జెన్‌కో హైడల్ డైరెక్టర్ ఎం.సుజయ్‌కుమార్ గురువారం పరిశీలించారు. ముందుగా ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు, సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ చిన్న కామేశ్వరరావు, ప్లాంట్ మేనేజర్ భీమవరపు బాలకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం కొత్తగా కట్టబోయే 5, 6 యూనిట్ల వద్దకు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి లోటుపాట్లు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అండర్ గ్రౌండ్ టర్నల్ వర్క్, పెన్‌స్టాక్ వద్ద పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు. అక్కడినుంచి ఫోర్‌బై రిజర్వాయర్, పవర్ కెనాల్, డొంకరాయి పవర్ ప్లాంట్ పవర్ కెనాల్, ఏబీపీ డ్యాం పరిశీలించారు. పరిశీలనకు వచ్చిన ఆయన్ను 5, 6 యూనిట్లు ఎప్పటికల్లా పూర్తవుతాయని విలేఖరులు అడగ్గా త్వరలో పూర్తి చేస్తామని, పొల్లూరు జల విద్యుత్ కేంద్రాల్లో అధికారులు, ఉద్యోగులు కలిసికట్టుగా పని చేస్తున్నారన్నారు. ఆయన వెంట విజయవాడ విద్యుత్ సౌధ నుంచి క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ కేవీ కనకదుర్గ, సివిల్ సీఈ కోటేశ్వరరావు, సివిల్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, లోయర్ సీలేరు అధికారులు డీఈటీ వరప్రసాద్, ఏడీఈ కొండబాబు, సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ వరప్రసాద్, ఏఈ పవన్, ఏపీ జెన్కో పొల్లూరు, మోతుగూడెం ప్లాంట్ సివిల్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసగించిన వ్యక్తిపై చీటింగ్ కేసు

కాకినాడ క్రైం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): విదేశాల్లో భారీ ప్యాకేజ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని మోసగించిన వ్యక్తిపై కాకినాడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం రాత్రి కేసు నమోదైంది. వివరాలిలా ఉన్నాయి. కాకినాడ జగన్నాథపురానికి చెందిన కె.వర్మ బీటెక్ పూర్తి చేశాడు. కాగా అతడి తండ్రి దశరథుడికి చిత్తూరు జిల్లాకు చెందిన హర్షవర్థన్ అనే వ్యక్తితో చాలాకాలంగా పరిచయం ఉంది. ఈ క్రమంలో వర్మకు లండన్‌లో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని దశరథుడిని అతడు నమ్మించాడు. ఈ నేపథ్యంలో గతేడాది అతడినుంచి హర్షవర్థన్ రూ.12లక్షల సొమ్ము వసూలు చేశాడు. అప్పటినుంచి ఉద్యోగం రాలేదు సరికదా తీసుకున్న రూ.12లక్షలకు హర్షవర్థన్ సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నాడు. ఈ నేపథ్యంలో తాము మోసపోయామని గ్రహించిన దశరథుడు గురువారం రాత్రి కాకినాడ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాజశేఖర్‌కు పట్టం కట్టండి

ఉభయగోదావరి జిల్లాల పరిశీలకుడు, ఎమ్మెల్సీ చిరంజీవి



కాకినాడలోని టీడీపీ కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సుకు హాజరైన పార్టీశ్రేణులు, మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి

కాకినాడ సిటీ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాజశేఖర్‌కు పట్టం కట్టాలని ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో గురువారం ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా ఎన్నికల పరిశీలకుడు చిరంజీవి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విచ్చేశారు. ఈ సందర్భంగా పరిశీలకుడు చిరంజీవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యక్షంగా జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఓట్ల నమోదు ఆలస్యంగా మొదలైనా ఉభయ గోదావరి జిల్లాల్లో 3,15,261మంది ఓటర్లు నమోదు అయ్యారన్నారు. ఇందుకు కృషిచేసిన ఎమ్మెల్యేలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పట్టభద్రుల ఓటర్ల నమోదులో కాకినాడ సిటీ నియోజకవర్గం ప్రథమస్థానం, రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం ద్వితీయస్థానం, కాకినాడ రూరల్ నియోజకవర్గం తృతీయస్థానంలో నిలిచాయన్నారు. జిల్లా అధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ పార్టీకోసం అహర్నిశలు కష్టపడిన రాజశేఖర్‌ను నెగ్గించుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు కొండబాబు, నానాజీ మాట్లాడుతూ పార్టీశ్రేణులు ప్రణాళికాబద్ధంగా పని చేసి రాజశేఖర్‌ను నెగ్గించుకోవాలన్నారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, రూరల్ నియోజకవర్గ కోకన్వీనర్ కటకంశెట్టి బాబి, టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు బోళ్ల కృష్ణమోహన్, తుమ్మల రమేష్, వొమ్మి బాలాజీ, జొన్నాడ వెంకటరమణ పాల్గొన్నారు.

అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రానికి.. జాతీయస్థాయి అవార్డు

అంబాజీపేట, జనవరి 23(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రానికి బెంగళూరుకు చెందిన ఐసీఏఆర్-ఎన్‌బీఏఐఆర్ సొసైటీ ఫర్ బయో కంట్రోల్ అడ్వాన్స్‌మెంట్ డాక్టర్ చందీష్ ఆర్ బళ్లాల్ టీమ్ అవార్డు ఫర్ అవుట్ స్టాండింగ్ ఎక్స్‌టెన్షన్ వర్క్ ఇన్ బయలాజికల్ కంట్రోల్ టీమ్ జాతీయస్థాయిలో లభించినట్లు పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ ఎన్‌బీవీ చలపతిరావు తెలిపారు. ఫిబ్రవరి 25నుంచి 27వ తేదీల్లో జరగనున్న సెంకడ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ బయోకంట్రోల్ కంట్రోల్, బయోకంట్రోల్ కంట్రిబ్యూషన్స్ టు వన్ హెల్త్ అవార్డును ప్రదానం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కొబ్బరి, కోకోలో జీవనియంత్రణ పద్ధతులద్వారా పురుగులు, తెగుళ్ల యజమాన్యంపై జరిగిన పరిశోధనలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేస్తామన్నారు. కీటక విభాగానికి చెందిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌బీవీ చలపతిరావు, తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బి.నీరజ, తెగుళ్ల విభాగం, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వి.గోవర్ధనరావు, శాస్త్రవేత్తలు ఎ.కిరీటి, డాక్టర్ వి.అనూష, డాక్టర్ పి.సునీతలు జాతీయస్థాయిలో అవార్డును అందుకోనున్నారు. ఆరు దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన ఈ పరిశోధన స్థానం రైతులకు చేసిన సేవలకు జాతీయస్థాయిలో అవార్డు రావడం ఎంతో అభినందనీయమని ఉద్యాన పరిశోధన స్థానం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచండి

శిక్షణ తరగతుల్లో విస్తరణ శిక్షణ కేంద్ర ప్రిన్సిపాల్ జే. వేణుగోపాల్



సామర్లకోట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన పెంచాలని విస్తరణ శిక్షణ కేంద్ర ప్రిన్సిపాల్ జే. వేణుగోపాల్ పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులకు ఈటీసీ ఆవరణలో రెండు రోజుల శిక్షణ తరగతులను గురువారం ఆయన ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ క్షేత్రస్థాయిలో సద్వినియోగమయ్యేందుకు మరింత కృషిచేయాలని తెలిపారు. సామర్లకోట ఈటీసీ ఆవరణలో పీసా చట్టంపై పంచాయతీ కార్యదర్శులకు వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించినశిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ వేణుగోపాల్ హాజరయ్యారు. అయిదు జిల్లాలకు చెందిన ఆయా పంచాయతీ కార్యదర్శులు 100 మంది హాజరయ్యారు. గిరిజనుల అటవీ హక్కులకు సంబంధించి బాధ్యతలు, హక్కులు, పీసా చట్టం (1996)పై అవగాహన కల్పించారు. ఒక్కొక్క బ్యాచ్‌లో 100 మంది కార్యదర్శులకు ఫిబ్రవరి 8 వరకు శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. జాయింట్ డైరెక్టర్ శ్రీదేవి, రమణ, జాయింట్ డైరెక్టర్ రామనాదం, ఫ్యాకల్టీలు శ్రీనివాసరావు, ఎం. చక్రపాణీరావు, నీహారిక, జగదీష్, వి.ప్రసాద్, వి. ఆంజనేయులు, పద్మజ, మొహిద్దీన్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు .. కళాశాల అభివృద్ధికి కృషి చేయాలి

జేఎన్టీయూకే ఇన్‌చార్జి వీసీ మురళీకృష్ణ

జేఎన్టీయూకే, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పూర్వ విద్యార్థులంతా తాము చదువుకున్న కళాశాల అభివృద్ధికి కృషిచేయాలని జేఎన్టీయూకే ఇన్‌చార్జి వీసీ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. వర్సిటీలోని అలూమ్నీ ఆడి టోరియంలో 1970-75 బ్యాచ్(ఈసీఈ) పూర్వ వి ద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వ హించారు. దీనికి ముఖ్యఅతిథిగా వీసీ హాజరయ్యారు. సభకు దీక్షిత్ అధ్యక్షత వహించారు. అనంతరం కళాశాల మాజీ ప్రిన్సిపాల్ కైలాసరావును సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కృష్ణప్రసాద్, బాలాజీ, లీలాకుమారి, తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌చార్జి వీసీతో 1970-75 బ్యాచ్ ఈసీఈ పూర్వ విద్యార్థులు

అమలాపురం

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

అల్లవరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వీవీఎల్ నరసింహారావు కుల వివక్ష పోరాట సంఘ డైరీని ఆవిష్కరించారు. జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసీదుర్గారావు, జనసేన నేత కంకిపాటి వీరబాబు, సర్పంచ్ సాధనాల వెంకట్రావు, నీటి సంఘం డైరెక్టర్ రుద్రరాజు రవికుమార్ పాల్గొన్నారు.

ఏక్‌కథమ్ ఫౌండేషన్ సాయం

అల్లవరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): దేవగుప్తం ఇందిరా కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బుంగ చిట్టిబాబు కుటుంబానికి ఏక్ క థమ్ ఔర్ యూఎస్‌ఏ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సాయం పంపిణీ చేశారు. ఫౌండేషన్ రాష్ట్ర మేనేజర్ శ్రీను మాసా బియ్యం, నిత్యావసరాలు, దుస్తులను అందజేశారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు

శాస్త్రవేత్త డాక్టర్ రవిభట్



అంబాజీపేట పరిశోధన కేంద్రంలో తెల్లదోమ ఆశించిన ఆకును పరిశీలిస్తున్న రవిభట్, శాస్త్రవేత్తలు

అంబాజీపేట, జనవరి 23(ఆంధ్రజ్యోతి): కొబ్బరి, అంతర పంటలు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తే ఆరోగ్యవంతమైన పంటలు పండించవచ్చునని అఖిల భారత వన్యతోటల సమన్వయ పథకం (సీపీసీఆర్ఐ) కాసరగడ్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రవిభట్ సూచించారు. అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ ఎన్‌బీవీ చలపతిరావు అధ్యక్షతన కొబ్బరి, అంతర పంటల సాగులో ప్రకృతి వ్యవసాయం అనే అంశంపై రైతు సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ అనుకూలమైన పద్ధతులు పాటిస్తూ, వివిధ రకాలైన అంతర పంటలను పెంపొందించడం ద్వారా దిగుబడులు సాధించడంతో పాటు అదనపు ఆదాయం సాధించవచ్చునన్నారు. తోటల్లో ఉన్న వ్యర్థాలను ఉపయోగించుకుని నేలను సారవంతంగా చేయడం ద్వారా దిగుబడులు సాధించవచ్చన్నారు. తొలుత పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ఎ.కిరీటి సదస్సుకు సంబంధించిన అంశాలను వివరించారు. కొబ్బరిలో ప్రకృతి వ్యవసాయం, కొబ్బరిలో పుప్పొడి, పిందెల ఎదుగుదల, కొబ్బరిచెట్టు మొవ్వు తదితం అంశాలపై రైతులకు వివరించారు. తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త జీవనియంత్రణ శిలీంద్రాలను ప్రయోగశాలలో ఉత్పత్తి చేయుట, కొబ్బరిలో అందుబాటులో ఉన్న ఐడీఎం స్పెషల్ ఫర్ కోకోనట్ గురించి శాస్త్రవేత్త బి.నీరజ వివరించారు. తొలుత గంగలకుర్రులోని అభ్యుదయ రైతు చిట్టావఝుల బాబూరావు పొలంలో క్షేత్రస్థాయిలో చేపడుతున్న ప్రకృతి వ్యవసాయాన్ని, కషాయాల తయారీ విధానాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పరిశోధన కేంద్రంలో జీవనియంత్రణ ప్రయోగశాలలను, జీవనియంత్రణ పరిశోధనలను ఆయన సమీక్షించారు. కీటక విభాగంలో జరుగుతున్న పరిశోధాన ప్రగతిని, బదనికల ప్రయోగశాలను నిశితంగా పరిశీలించారు. అలాగే జీవనియంత్రణ ప్రయోగశాలలో జరుగుతున్న పరిశోధనా ప్రగతిని, క్షేత్రస్థాయి పరిశోధనలను పరిశోధన కేంద్రం అధిపతి చలపతిరావు వివరించారు. అనంతరం డాక్టర్ వి.గోవర్ధనరావు రైతులకు పలు సూచనలు చేశారు.

బండారు వారి ఆత్మీయ సమావేశం



ఎమ్మెల్యే సత్యానందరావును సన్మానిస్తున్న బండారు కుటుంబీకులు

మలికిపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఆత్మీయ సమావేశాలు అనుబంధాలకు మూలమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బట్టేలంకలో బండారు కుటుంబీకుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇటువంటి కలయికల వల్ల పదిమందికి మేలు జరగాలని, ఐకమత్యంతో ముందుకు వెళ్లాలన్నారు. బండారు కుటుంబీకుల్లో పెద్ద అయిన బండారు పెదవెంకటసత్యనారాయణను సన్మానించారు. అలాగే బండారు కుటుంబీకులు బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్‌చార్జి బండారు శ్రీనివాసరావులను, బండారు రామ్మోహనరావులను సన్మానించారు. కార్యక్రమంలో బండారు విజయ్‌కుమార్, బండారు పెదవెంకటసత్యనారాయణ, బండారు బాబూరావు, బండారు ఏసుబాబు, బండారు భాస్కరరావు, సురేష్, నాగరాజు, శ్రీనివాసరావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో లక్షల డప్పుల మహా ప్రదర్శన



రోళ్లపాలెంలో డప్పుల మోత మోగిస్తూ ప్రచారం

అమలాపురం రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి7న హైదరాబాద్‌లో జరిగే లక్షల డప్పులు, వేల గొంతుల మహాప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సవరపు భైరవమూర్తి పిలుపునిచ్చారు. రోళ్లపాలెం దండోరా పేటలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నూటుకుర్తి సత్యనారాయణ తదితరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అధిక సంఖ్యలో మాదిగ అనుబంధ కులాలప్రతినిధులు మహాప్రదర్శనను విజయవంతం చేయాలని డప్పులు కొడుతూ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుమర్తి మోహన్, సీనియర్ నాయకులు ఆకుమర్తి ఆశీర్వాదం, చుట్టుగుళ్ల నీలకంఠం, లూటుకుర్తి చిన్నా, ఖండవల్లి ఏలియా, ఉందుర్తి కిశోర్, చేట్ల దుర్గారావు, మల్లవరపు వెంకన్న, పలివెల మోహనరావు, దిగుమర్తి బాబూరావు పాల్గొన్నారు.

హత్యాయత్నానికి పాల్పడ్డ ముగ్గురి అరెస్టు

అమలాపురం టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఒక వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడ్డ ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి కోర్టులో హాజరు పరుచగా 14 రోజులు రిమాండు విధించినట్టు పట్టణ సీఐ పి.వీరబాబు గురువారం తెలిపారు. ఈదరపల్లి వంతెన సమీపంలో సవరప్పాలేనికి చెందిన కమ్మసత్తి దుర్గాప్రసాద్‌పై అదే గ్రామానికి చెందిన పరమట ఆనందరావు, సురేష్‌లతో పాటు నారాయణపేటకు చెందిన బర్రి వీరవెంకటసత్యనారాయణ అమానుషంగా దాడి చేశారు. దాడికి పాల్పడ్డ ముగ్గురినీ అరెస్టు0చేసి అమలాపురం కోర్టులో హాజరు పరుచగా 14 రోజులు రిమాండు విధించడంతో కొత్తపేట సబ్‌జైలుకు తరలించామన్నారు.

ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు









అమలాపురం: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, ముమ్మిడివరం: లోకేశ్ పుట్టినరోజు వేడుకలు, పి.గన్నవరం: కేక్ కట్ చేస్తున్న నామన రాంబాబు, రాజోలు:తాటిపాకలో ఎంపీపీ కేతాకు కేక్ తినిపిస్తున్న గుబ్బల శ్రీనివాస్





అయినవిల్లి: వేడుకల్లో రెడ్డి సుబ్రహ్మణ్యం, నామన రాంబాబు, అంతర్వేది:కేక్ కట్‌చేస్తున్న టీడీపీ నాయకులు

అమలాపురంటౌన్/రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను గురువారం అమలాపురం టీడీపీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబుతో పాటు టీడీపీ శ్రేణులు రక్తదానం చేశారు. అనంతరం లోకేశ్ జన్మదిన వేడుకల కేక్‌ను ఆనందరావు కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, నాయకులు పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయవెంకటలక్ష్మి, బొర్రా ఈశ్వరరావు, తిక్కిరెడ్డి నేతాజీ, బోనం సత్యవరప్రసాద్, బత్తుల సాయి, పొలమూరి ధర్మపాల్, నల్లా చిట్టిబాబు, పట్నాల రమణ తదితరులు పాల్గొన్నారు. నల్లమిల్లిలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్ ఆధ్వర్యంలో సమకూర్చిన నూతన వస్త్రాలను ఎమ్మెల్యే ఆనందరావు పంపిణీ చేశారు. బండారులంకలో మాజీ జడ్పీటీసీ చింతా శంకరమూర్తి ఆధ్వర్యంలో లోకేశ్ సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుతూ పార్టీ శ్రేణులు స్థానిక శ్రీభువనేశ్వరి సమేత త్రయంబకేశ్వరస్వామి ఆలయంలో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పెనుమాల సునీతతో కలిసి పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, కిరాణా సామగ్రి అందించారు. కార్యక్రమంలో ఏకుల విజయ్, అల్లక నూకరాజు, కొండా రాజు, చింతపట్ల గంగాసత్యనారాయణ, గుమ్మిడి సత్తిబాబు, అంబేడ్కర్, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు. పేరూరులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించిన లోకేశ్ జన్మదిన వేడుకల్లో కూటమిశ్రేణులు పాల్గొన్నాయి.

పల్లంకుర్రులో వేడుకలు

కాట్రేనికోన, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పల్లంకుర్రు బస్టాండ్‌లో గురువారం జరుపుకున్నారు. మాజీ జడ్పీటీసీ ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, మండల టీడీపీ కార్యదర్శి జనిపెల్ల సోమన్న, మంతెన నూరిబాబురాజు, గెద్ద శ్రీను, ఇసుకపట్ల రాంబాబు, ఇసుకపట్ల రమణ, పాండు, రాజా, వెంట్రు సుధీర్, తనింకి శ్రీను, అబ్రహాం, మోకా సత్తిబాబు, వరసాల రాంప్రకాష్, ప్రసన్న పాల్గొన్నారు.

పండ్లు, పాలు పంపిణీ

ముమ్మిడివరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సోదరుడు పృథ్విరాజ్ ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, అర్థాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణకుమార్, కాకర్లపూడి రాజేష్, గొల్లపల్లి గోపి, దాట్ల బాబు, యాళ్ల ఉదయ్, ములపర్తి బాలకృష్ణ, అడబాల సతీష్, పిల్లి నాగరాజు, విళ్ల వీరాస్వామినాయుడు, మాదాల నాగసత్యమంగాకుమారి, గోదశి పుండరీష్, దూడల స్వామినాయుడు, విత్తనాల రవి, ఉంగరాల వెంకటేశ్వరరావు, కురసాల శివ, సత్తి నూకరాజు, దంగేటి శ్రీను, బొంతు నాగరాజు, గోరింట శ్రీనురాజు, బడుగు సందీప్‌సాయి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

అయినవిల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేశ్ జన్మదిన వేడుకలను పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయినవిల్లిలంకలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. జన్మదిన వేడుకల కేక్‌ను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు, టీటీడీ మాజీ సభ్యుడు డొక్కా నాథ్‌బాబులు కట్ చేశారు. క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యపురాజు సత్తిబాబురాజు, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర సభ్యుడు బొంతు పెదబాబు, బొబ్బా ప్రభాత్‌కుమార్, గణపతి వీరరాఘవులు, వారా లక్ష్మీనరసింహారామ్, కుడుపూడి బుజ్జి, బడుగు భాస్కర జోగేష్, మట్టపర్తి అచ్యుత్, తోటకూర సూరిబాబు, మేడిశెట్టి అంజిబాబు పాల్గొన్నారు.

లోకేశ్ ఆయురారోగ్యాలతో ఉండాలి

పి.గన్నవరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకుని ఆయురారోగ్యాలతో ఉండాలని టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు ఆకాంక్షించారు. పి.గన్నవరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన మాట్లాడారు. ప్రతి టీడీపీ కార్యకర్త పార్టీ సభ్యత్వం కల్గి ఉండాలన్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, స్థానిక కూటమి నాయకులతో కలిసి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో తోలేటి సత్తిబాబు, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, మట్టపర్తి రామకృష్ణ, చొల్లంగి సత్తిబాబు, సంసాని పెద్దిరాజు, అంబటి భూలక్ష్మి, నక్కా సత్యనారాయణ, యండ్ర శ్రీనివాసరావు, కె.సత్యనారాయణరాజు, శేరు శ్రీనుబాబు, బొండాడ నాగమణి, కుంపట్ల నాయుడు, గుత్తుల రామకృష్ణ, గనిశెట్టి ఈశ్వర్, పులపర్తి సూజాత, విత్తనాల ఆదినారాయణ, పరమట సత్యనారాయణ, బొరుసు సుబ్బరాజు, గుడాల సంపత్, చీకట్ల అర్జునరావు తదితరులు పాల్గొన్నారు. నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు పాలకొల్లు ప్రభుత్వాసుపత్రి వద్ద కె.ఏనుగుపల్లికి చెందిన టీడీపీ నిమ్మకాయల శేషునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కూటమి నాయకులతో కలిసి ఆయన కేక్‌కట్ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి వద్ద ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్ ద్వారా 250మందికి శేషునాయుడు ఆర్థిక సాయతో అన్నదానం చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు, పాలకొల్లు పట్టణ కూటమి నాయకులు శేషునాయుడుకు అభినందనలు తెలిపారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

అంబాజీపేట, జనవరి 23(ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను పలు గ్రామాల్లో కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట, కె.పెదపూడి గ్రామాల్లో ఆయన పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు. అనంతరం నాగాబత్తుల సుబ్బారావు సమకూర్చిన దుప్పట్లు పేదలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బొంతు పెదబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, దాసరి వీరవెంకట సత్యనారాయణ, గణపతి వీరరాఘవులు, నాగాబత్తుల వెంకటసుబ్బారావు, గుడాల జీ, చిన్నం బాలవిజయరావు, జల్లి బాలరాజు, పెదపూడి శ్రీనివాసరావు, అరిగెల బలరామమూర్తి, దొమ్మేటి శ్యామ్, సాయికృష్ణ, రామారావు, మైపాల తాతాజీ, సుంకర బాలాజీ, పబ్బినీడి రాంబాబు, దువ్వూరి సురేష్, కాసా నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

రాజోలు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు గురువారం రాజోలులో గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, తాటిపాకలో ఎంపీపీ కేతా శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తాటిపాకలో ఎంపీపీ కేతా, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య, రక్తదాన శిబిరాన్ని గుబ్బల ప్రారంభించారు. ఈశిబిరంలో 300మంది రోగులను పరీక్షించి ఎంపీపీ కేతా చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రక్తదానం చేసిన 50మందిని ఆయన అభినందించారు. అనంతరం భారీ కేక్‌ను ముదునూరి చినబాబు కట్ చేసి అందరికీ పంచారు. రాజోలులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల కేక్ కట్‌చేసి అందరికీ పంచారు. ఆయన ఆర్థిక సహాయంతో వంద మంది నిరుపేదలకు దుప్పట్లు పంచిపెట్టారు. అనంతరం రాజోలు వివేకానంద మనోవికాస కేంద్రం వద్ద దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బూత్ కమిటీల కోఆర్డినేటర్ చాగంటి స్వామి, వైస్ ఎంపీపీ పొలమూరి శ్యామ్‌బాబు, రాజోలు గవర్నమెంట్ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మటపర్తి లక్ష్మి, సర్పంచ్‌లు గిడుగు బుజ్జి, కడలి సత్యనారాయణ, కడలి నీటి సంఘం అధ్యక్షుడు గాలిదేవర వెంకన్నబాబు, చిట్టూరి సంతోష్, అడబాల సత్యరమేష్, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇస్మాయిల్, కరపా భద్రరావు, మామిడిశెట్టి నాగరాజు, కాండ్రేగుల భవానీ, పితాని భాస్కర్, మానుకొండ దుర్గాప్రసాద్, కాండ్రేగుల కృష్ణ, సోమిశెట్టి ప్రకాష్, కాండ్రేగుల స్వామి పాల్గొన్నారు.

మలికిపురంలో కేట్ కటింగ్

మలికిపురం, జనవరి 23(ఆంధ్రజ్యోతి):టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను మలికిపురం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మలికిపురం గాంధీబొమ్మల సెంటర్‌లో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అడబాల యుగంధర్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మంగెన భూదేవి, గెడ్డం సింహ, జంపన సత్యనారాయణరాజు, మంగెన నాని, కాకి లక్ష్మణ్, చెల్లింగి సత్యనారాయణ, పిండి సత్యనారాయణ, అడబాల శేషారావు, అంబటి లక్ష్మీనారాయణ, పుణ్ణం గంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో సుదర్శన హోమం

అంతర్వేది, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలంలో మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు జరిపారు. పార్టీ మండలాధ్యక్షుడు ముప్పర్తి నాని, ప్రధాన కార్యదర్శి తాడి సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు, టీడీపీ నాయకుల నేతృత్వంలో పలుచోట్ల కేక్ కటింగ్ నిర్వహించారు. అంతర్వేది దేవస్థానం సెంటర్‌లో చెల్లుబోయిన శ్రీనివాస్, బత్తుల రాము, సాయిబాబురాజు కలిసి కేక్ కట్ చేసి పలువురికి పంచారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సుదర్శన హోమం, స్వామివారికి ప్రత్యేక పూజలను లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా చెల్లుబోయిన శ్రీనివాస్ జరిపించారు. ఆయాకార్యక్రమాల్లో పొన్నాల విజయ్, తిరుమాని ఆచార్యులు, శంకరగుప్తం కొండ, శంకరగుప్తం నాని, కొల్లు రాము, గుర్రం సునీల్, మందపాటి వెంకటేశ్వర్లు, తాడి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భావితరానికి కాబోయే నాయకుడు

మామిడికుదురు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలను మామిడికుదురులో గురువారం ఘనంగా నిర్వహించారు. మామిడికుదురులోని బస్టాండు కూడలిలో జడ్పీ చైర్మన్ నామన కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచారు. భావితరానికి కాబోయే నాయకుడని కొనియడారు. కార్యకర్తల కోసం నారా లోకేశ్ అనేక పథకాలు రూపందిస్తున్నారన్నారు. డెల్టా మాజీచైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, ఈలి శ్రీనివాస్, బోనం బాబు, సూదా బాబ్జి, వర్ధినేని బాబ్జి, కొమ్ముల నందిబాబు, ముఖ్రం హుస్సేన్, కడలి నూకరాజు, లంకే శ్రీనివాస్, సాపే ఏకాదశి, చుట్టుగుళ్ల కిశోర్, టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి

అమలాపురం టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను రాయుడు కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యనగర్‌లోని శ్రీగోపాలకృష్ణగోఖలే మున్సిపల్ పాఠశాల ఆవరణలో రాయుడు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. సైన్స్ చక్రవర్తి సీవీ సర్వేశ్వరశర్మ, హైకోర్టు న్యాయవాది ముషిణి రామకృష్ణారావులు ముఖ్య అతిథులుగా హాజరై బోస్ సేవలను కొనియాడారు. బోస్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కరాటం ప్రవీణ్, హెచ్‌ఎం ఎం.గంగరాజు, బి.చంద్రకళ, ఎన్.మహాలక్ష్మి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట, (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గంగలకుర్రు అగ్రహారం, తొండవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హెచ్‌ఎంలు రాజశేఖర్, పీవీ కేశవాచార్యులు చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పారి శశికుమార్, పి.సూర్యచంద్రరావు, ఎంఎస్ఎస్ కుమారి, బి.శ్రీనివాస్, ఎం.చంద్రరావు, శ్యామ్‌ప్రసాద్, శ్రీనివాసరావు, పి.సత్యనారాయణ, అరుణకుమారి, ప్రసాద్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): స్వాతంత్రోద్యమంలో సుభాష్‌చంద్రబోస్ పాత్ర కీలకమైందని పలువురు పేర్కొన్నారు. నేతాజీ జయంతిని గురువారం నగరం ముస్లింవీధిలోని స్కూలులో నిర్వహించారు. బోస్ చిత్రపటాన్ని మామిడికుదురు కళాశాల ప్రిన్సిపాల్ ఏసుబాబుకు ఉపాధ్యాయుడు మాగాపు విజయదుర్గారావు అందించారు. కార్యక్రమంలో నక్కా పట్టాభిరామ్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

యానాం, (ఆంధ్రజ్యోతి): యానాం సమాచారశాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం స్థానిక ఫెర్రీరోడ్డులోని ఆయన విగ్రహానికి పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి, ఎస్పీ రాజశేఖరన్ పూలమాలలువేసి నివాళులర్పించారు. నేతాజీ సేవలను ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు హసంని రామలక్ష్మణుడు వివరించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి కార్యాలయం సూపరింటెండెంట్ కాళ్ల సత్యనారాయణ, ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు, సమాచారశాఖ అధికారి కేఎల్‌వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ విజేత మామిడికుదురు జట్టు

మామిడికుదురు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): కోనసీమ క్రీడోత్సవం-ఆటలతో ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో మామిడికుదురు హైస్కూలు జట్టు మొదటిస్థానం సాధించినట్టు హెచ్‌ఎం సీహెచ్ నిరంజని తెలిపారు. అమలాపురంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఐ.పోలవరం హైస్కూలు జట్టుతో హోరాహోరీగా జరిగిన ఫైనల్స్ పోటీల్లో తమ హైస్కూలు జట్టు విజేతగా నిలిచిందన్నారు. క్రీడాకారులను హెచ్‌ఎం, పీడీ చలపతిరావు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

శతాధిక వృద్ధుడి మృతి



అంబాజీపేట, జనవరి23(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీల ఆసుపత్రి దొమ్మేటివారిపాలెంలో పితాని నాగూర్(103) శతాధిక వృద్ధుడు గురువారం మృతిచెందారు. అతడికి భార్య, కుమార్తు, కుమార్తె ఉన్నారు. ఆయన కుమారుడు జనసేన నాయకుడు వెంకటేశ్వరరావును పలువురు కూటమి నేతలు పరామర్శించారు. నాగూర్ భౌతికకాయాన్ని పలువురు సందర్శించి సంతాపం తెలిపారు.

ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర ఫైనాన్స్ కార్యాలయ ఏఏవో రమ్యప్రసన్న

ముమ్మిడివరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): బిల్లుల మంజూరు, ఖర్చుల విషయంలో ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని రాష్ట్ర ఫైనాన్స్ కార్యాలయ ఏఏవో ఎస్.రమ్యప్రసన్న పేర్కొన్నారు. ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజనీరింగ్ సమావేశపు మందిరంలో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీంబాషా ఆధ్వర్యంలో సమగ్రశిక్ష ఐటీ సిబ్బంది, మండలస్థాయి అక్కౌంటెంట్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. శిక్షణలో ముఖ్య అతిథిగా రమ్యప్రసన్న మాట్లాడుతూ ప్రతీనెల పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలతో పాటు ఉద్యోగుల జీతభత్యాలకు ప్రభుత్వం నుంచి విడుదలవుతున్న నిధులను సక్రమంగా సమర్థవంతంగా ఖర్చు చేయాల్సి ఉందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించకుంటే ఆర్థిక వ్యవస్థపై పెనుభారం పడుతుందన్నారు. ఈశిక్షణ శిబిరాన్ని సమగ్ర శిక్ష ఫైనాన్స్ అండ్ అక్కౌంట్ ఆఫీసర్ జి.ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. రాష్ట్ర కార్యాలయం నుంచి విచ్చేసిన ఏఏవోలు ధూళిపూడి మనోహర్, పి.రవికుమార్ మాట్లాడుతూ జిల్లా, మండల కార్యాలయాలకు మంజూరయ్యే నిధులను ఖర్చు చేసే విధానం, రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్‌లో వ్యయ, జమల నిర్వహణ వంటి విషయాలపై శిక్షణ ఇచ్చారు. ఉత్తమ సేవలందిస్తున్న కాకినాడ జిల్లా సిస్టమ్ అనలిస్ట్ సత్యశిరోమణి, ఎఫ్‌ఏవో ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో దుశ్శాలువాలు, జ్ఞాపికతో సత్కరించారు. కాకినాడ ఏఎఫ్ఏవో వారణాసి పద్మావతి, సమగ్ర శిక్షా ఏపీవో డాక్టర్ ఎంఏకే భీమారావు, ఐఈకోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ, సమగ్ర శిక్ష కార్యాలయ సూపరింటెండెంట్ సమగ్రశిక్ష జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సత్కారం

ముమ్మిడివరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన తరువాత తొలిసారిగా ముమ్మిడివరం విచ్చేసిన అడబాల సత్యనారాయణను ముమ్మిడివరంలో బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అల్లూరి వెంకటసత్యనారాయణరాజు, కొయ్యల దుర్గారావు, దంతులూరి సాయిరాజు, కోనే రాంబాబు, రొక్కాల సత్తిబాబు, నలమాటి లంకరాజు, కుడుపూడి దుర్గాప్రసాద్, నూకల రాజు, బసవా శ్రీహరిబాబు, గొలకోటి కాశీరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అడబాల మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

మామిడికుదురు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని సర్పంచ్ సుందరనీడి రాజేష్‌కుమార్ కొనియాడారు. పెదపట్నంలంక హైస్కూలుకు హైదరాబాద్‌కు చెందిన దాత ఆరేటి రవికుమార్ అందించిన రూ.90వేలు విలువైన డ్యూయల్ డెస్క్‌లు దాత తరపున బొరుసు భూషణం, కొల్లా స్వామినాయుడు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య, ఎస్ఎంసీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, హెచ్‌ఎం కె.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 27న అసిస్టెంట్ పోస్టులకు రాత పరీక్ష

యానాం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ పోస్టుల భర్తీకి ఏప్రిల్ 27న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు పాలనా సంస్కరణల విభాగం అండర్ సెక్రటరీ వి.జైశంకర్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టిక్కెట్లను ఎప్పుడు జారీ చేసేది త్వరలో తెలియచేస్తామన్నారు. వివరాలు పాలనా సంస్కరణల విభాగం వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు.

బెస్ట్ బూత్‌లెవెల్ ఆఫీసర్‌గా సురేష్



యానాం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతీ సంవత్సరం ఎన్నికల శాఖ ఉత్తమ బూత్‌లెవెల్ అధికారులను ఎంపిక చేస్తుంది. దీనిలో భాగంగా పుదుచ్చేరి, కారైకాల్, మహే, యానాం నుంచి 12మందిని ఎంపికచేసింది. వీరిలో యానాం దరియాలతిప్పకు చెందిన కమిడి సురేష్ యానాం రీజియన్ బెస్ట్ బూత్‌లెవెల్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఈనెల 25న పరిపాలనాధికారి నుంచి ఆయన అవార్డును అందుకుంటారు.

వంద పాఠశాలల్లో ఉచిత వైద్య పరీక్షలు

ఉప్పలగుప్తం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా శతజయంత్యుత్సవాల సందర్భంగా కోనసీమలో ఎంపికచేసిన వంద పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్టు సత్యసాయి సేవా సమితి అమలాపురం డివిజన్ కన్వీనర్ డాక్టర్ జి.ప్రభాకర్ తెలిపారు. గురువారం గొల్లవిల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ముక్కు, చెవి, గొంతు, దంత పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రభాకర్, డాక్టర్ వై.కళ్యాణ్ వైద్యసేవలు అందించారు. సత్యసాయి సేవాదళ్ కన్వీనర్ బద్రి సాయిప్రసాద్, సభ్యులు పేరాబత్తుల శ్రీను, పేరాబత్తుల రాజా, వాలా రాజా, వాకపల్లి శివరామకృష్ణ సేవలందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అంతర్వేది, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గుడిమూల గ్రామానికి చెందిన కొల్లాబత్తుల తాతారావు(78) బుధవారం రాత్రి ఇంటి వద్ద నుంచి రోడ్డు దాటుతున్న సమయంలో వెనుక నుంచి బైక్ ఢీకొనడంతో తాతారావు తీవ్ర గాయాల పాలయ్యాడు. తాతారావును స్థానికుల సాయంతో అంబులెన్సులో మలికిపురం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్టు వైద్యులు తెలిపారని పోలీసులు చెప్పారు. తాతారావుకు ఇద్దరు కుమారులు ఉండగా ఒక కుమారుడు గతంలో మరణించగా మరో కుమారుడు జీవనోపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉన్నాడు. కోడలు స్పందన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కె.దుర్గాశ్రీనివాస్ తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

రాజోలు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): కడలి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో యూటీఎఫ్ రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను సంఘ అధ్యక్షుడు కంచర్ల బాబి గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బాబి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుసుమంచి పాపారావు, కోశాధికారి కంచర్ల కృష్ణమోహన్, యూటీఎఫ్ అధ్యక్షుడు కె.రాజబాబు, ఏఎస్ఎస్ అధ్యక్షుడు ఎ.దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి కేవీఎస్ఎన్ బాబు, బి.రాచయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పి.గన్నవరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): నరేంద్రపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 33 కేవీ పనులు, ఆర్‌అండ్‌బీ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా స్తంభాలు మార్పు చేసేందుకు పి.గన్నవరం, నరేంద్రపురం సబ్‌స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు శుక్రవారం ఉదయం 9నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రవికుమార్ తెలిపారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): మామిడికుదురు మండలంలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ తెలిపారు. 132కేవీ లైన్‌లో చెట్ల తొలగింపు, విద్యుత్ లైన్ల మరమ్మతులను నగరం సబ్‌స్టేషన్‌తో పాటు మగటపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు

ఉప్పలగుప్తం, (ఆంధ్రజ్యోతి): ఉప్పలగుప్తం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉప్పలగుప్తం, భీమనపల్లి ఫీడర్లపై ట్రీ ట్రిమ్మింగ్, లైన్స్ నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఈఈ ఎం.రవికుమార్, ఏఈ శ్రీహరి తెలిపారు. ఉప్పలగుప్తం, గొల్లవిల్లి, భట్టుపాలెం, సూదాపాలెం, గంధంవారిపాలెం, మంచెంవారిపాలెం, భీమనపల్లి, విలసవిల్లి, సింగరాయపాలెం, నంగవరం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

రాజోలు, (ఆంధ్రజ్యోతి): రాజోలు పి.గన్నవరం, మామిడికుదురు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాల్లో శుక్రవారం ఉదయం 8నుంచి 2గంటల వరకు 132 కేవీ లైన్ మరమ్మతులు, చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా సరఫరాను నిలిపివేయనున్నట్లు అమలాపురం ఈఈ రవికుమార్ తెలిపారు.

వర్తక సంఘం ఆర్థిక సాయం అందజేత

ముమ్మిడివరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): కేశనకుర్తి గిరిబాబు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. వస్త్ర వ్యాపారుల సంఘ సభ్యులు గురువారం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50వేలు ఆర్థికసాయం అందించారు. చాంబర్‌ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, వస్త్రవ్యాపార సంఘ అధ్యక్షుడు వస్త్రాల సూర్యనారాయణ, చింతకింద రామకృష్ణ, వస్త్రాల బాబి, తాళ్ల విశ్వేశ్వరరావు, నూకల మణి, విళ్ల చలపతి, పాబోలు కుమార్, కుసునూరి లక్ష్మణుడు, మోహన్, పట్టా కృష్ణపాల్గొన్నారు.

రేపు జాతీయ ఓటర్ల దినోత్సవ 3కే రన్

అమలాపురం రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఈనెల25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 3కే రన్ నిర్వహిస్తున్నట్టు అమలాపురం తహశీల్దార్ పలివెల అశోక్ ప్రసాద్ తెలిపారు. ఉదయం 6.30గంటలకు కలెక్టరేట్ నుంచి అమలాపురం గడియార స్తంభం సెంటర్ వరకు నిర్వహించే 3కే రన్‌ను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, జేసీ టి.నిషాంతి ప్రారంభించి పాల్గొంటారన్నారు. సీనియర్ సిటిజన్లను సన్మానించడంతో పాటు కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి గుర్తింపు కార్డులను అందజేస్తామన్నారు.

మండపేట

కొత్తపేట • మండపేట • రామచంద్రపురం

రహదారికి మరమ్మతులపై హర్షాతిరేకాలు



కూర్మాపురం-కురకాళ్లపల్లి రహదారి మరమ్మతులు చేస్తున్న దృశ్యం

రాయవరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి, మరమ్మతులకు నిధులు మంజూరు చేయకపోవడంతో పెద్ద పెద్ద గుంతలతో ప్రయాణానికి ఇబ్బందులు పడటంతో పాటు పలువురు ప్రమాదాలకు గురయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయా రోడ్లను త్వరితగతిన మరమ్మతులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చొరవతో రోడ్ల మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కూర్మాపురం-కురకాళ్లపల్లి రోడ్డు మరమ్మతులు చేపట్టారు. కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో రామచంద్రపురం ఆర్అండ్బీ డీఈఈ టీవీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతులు చేపట్టడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

గాడ్ ఆశీస్సులు పొందిన అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

రాయవరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుపాక విజయదుర్గా పీఠాన్ని గురువారం కృష్ణాజిల్లా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు మనోజ్ సందర్శించారు. విజయదుర్గా అమ్మవారికి కుంకుమార్చనలు, హారతులు జరిపిన అనంతరం పీఠాధిపతి గాడ్ ఆశీస్సులు పొందారు. పీఠాధిపతి గాడ్‌ను ఆయన సత్కరించారు. విజయదుర్గా సేవా సమితి ప్రతినిధి గాదే భాస్కరనారాయణ ఎమ్మెల్యేను సత్కరించి అమ్మవారి ప్రతిమ, ప్రసాదాన్ని అందించారు. పీఠంతో తనకు ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆయన వెంట పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు, పీఆర్వో బాబి, వెదురుపాక టీడీపీ నేతలు కొవ్వూరి చంటిరెడ్డి, కొవ్వూరి నాగిరెడ్డి, మల్లిడి వెంకన్నబాబు తదితరులు ఉన్నారు.

రహదారి నిర్మాణానికి భూమిపూజ

కె.గంగవరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): పాడైన రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం పేకేరు ఆర్అండ్‌బి రోడ్డు నుంచి నల్లచెరువుపుంత వరకు ఉన్న రోడ్డు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో రహదారుల నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ పంపన నాగమణి, యర్రపోతవరం డీసీ అధ్యక్షుడు నిడదవోలు సుబ్రహ్మణ్యం, కోటిపల్లి డీసీ దాట్ల విజయ గోపాల్ రాజ్, సర్పంచ్ కె.సందీప్, కూటమి నాయకులు తోట వెంకన్న, చలగళ్ల నాగేశ్వరరావు, గోపాలకృష్ణ, కొత్తపల్లి అరుణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ద్రాక్షారామలో ఆక్రమణలో ఉన్న భవనాలను తొలగిస్తున్న దృశ్యం

ద్రాక్షారామలో కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

ద్రాక్షారామ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): భీమేశ్వరస్వామి మాడవీధిలో ఆక్రమణల తొలగింపు రెండో రోజు గురువారం కూడా కొనసాగింది. ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్, అదనపు ఎస్ఐ భుజంగరావు ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు మధ్య పంచాయతీ కార్యదర్శి పెట్టా సత్యనారాయణ, సిబ్బంది ఆక్రమణలో ఉన్న భవనాలను జేసీబీతో తొలగించారు. గురువారం సాయంత్రానికి ఆక్రణల తొలగింపు కొలిక్కివస్తుందని భావిస్తున్నారు.



రావులపాలెంలో మంత్రి లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు



మండపేటలో మంత్రి లోకేశ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

ఏక్‌కథమ్ ఫౌండేషన్ సాయం

అల్లవరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): దేవగుప్తం ఇందిరా కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బుంగ చిట్టిబాబు కుటుంబానికి ఏక్ క థమ్ ఔర్ యూఎస్ఏ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సాయం పంపిణీ చేశారు. ఫౌండేషన్ రాష్ట్ర మేనేజర్ శ్రీను మాసా బియ్యం, దుస్తులను అందజేశారు.



ఆలమూరు మండలం కలవచర్లలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

రాష్ట్రాభివృద్ధికి మంత్రి లోకేశ్ కృషి స్ఫూర్తిదాయకం

జన్మదిన వేడుకల్లో మంత్రి సుభాష్, ఎమ్మెల్యే వేగుళ్ల

రామచంద్రపురం(ద్రాక్షారామ), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధిలో టీడీపీ జాతీయ కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్ కృషి స్ఫూర్తిదాయకమని మంత్రి సుభాష్ అన్నారు. గురువారం మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు రామచంద్రపురంలో జరిపారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా రైసు మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చుండ్రు వీవీఎస్ఎస్ చౌదరి(యండగండి చౌదరి) సౌజన్యంతో సమకూర్చిన దుస్తులను అనాథ శరణాలయంలో పిల్లలు, వృద్ధులు, పారిశుద్ధ్య కార్మికులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నదానం జరిపారు.

అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేసిన మంత్రి: అనాథ శరణాలయం పిల్లల మధ్య లోకేశ్ జన్మదిన కేక్‌ను మంత్రి సుభాష్ కట్ చేశారు. కార్యక్రమంలో రైసుమిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చుండ్రు వీవీఎస్ఎస్ చౌదరి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మాజీ ఏఎంసీ చైర్మన్లు కొమరిన వీర్రాజు, గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, టీడీపీ మండల అధ్యక్షుడు పితాని వీరభద్రరావు, కౌన్సిలరు అంకం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ టేకుమూడి సత్యనారాయణ, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, వైట్ల గజలక్ష్మి అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండపేట: మంత్రి లోకేశ్ సమర్థవంతమైన యువనేత అని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో గురువారం జరిగిన లోకేశ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే వేగుళ్ల కేక్ కట్ చేసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వాలు కోటి దాటాయంటే అది లోకేశ్ కృషేనని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రధానిగా చూడాలన్నది తన కోరికగా తెలిపారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.



ఆత్రేయపురం: వాడపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బండారు తనయుడు సంజీవ్

కార్యక్రమంలో మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, తూర్పుకాపు కార్పొరేషన్ సభ్యురాలు గడి సత్యవతి, మాదిగ కార్పొరేషన్ సభ్యుడు మందపల్లి చంద్రశేఖర్,



మండపేట: ద్వారపూడిలో దుప్పట్లను పంపిణీ చేస్తున్న టీడీపీ, కూటమి నేతలు

గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, వాకచర్ల గుప్తా, మున్సిపల్ కౌన్సిలర్‌లు, వార్డు ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

మండపేట రూరల్‌లో..: ద్వారపూడి గ్రామంలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలను టీడీపీ, జనసేన కూటమి నాయకుల ఆధ్వర్యంలో గురువారం పార్టీ కార్యాలయంలో జరిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు యరగతపు బాబ్జి సారథ్యంలో జరిగిన వేడుకల్లో కూటమినేతలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమినేతలు చేకూరి రమేష్‌రాజు, గోణం పుల్లయ్య తదిత రులు పాల్గొన్నారు.

ఆలమూరు: మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలను గురువారం మండలంలో ఘనంగా జరిపారు. కలవచర్లలో సర్పంచ్ వడ్డి వెంకన్న, ఆలమూరు ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు అధ్వర్యంలో వేడుకలు జరిపి కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. పెదపళ్లలో టీడీపీ నాయకులు సలాది నాగేశ్వరరావు అధ్వర్యంలో టీడీపీ నాయకులు ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో లోకేశ్ జన్మదినం సందర్భంగా పూజలు జరిపారు.

మంత్రి లోకేశ్ కోసం పూజలు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరిపారు. ఎమ్మెల్యే బండారు తనయుడు సంజీవ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఫంక్షన్ హాలులో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో ముదునూరి వెంకట్రాజు, కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాధం, యేపుగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భావి భారత ప్రధానిస్థాయికి లోకేశ్ ఎదగాలి ఎమ్మెల్యే వేగుళ్ల

రాయవరం: భవిష్యత్‌లో భావి భారత ప్రధానిస్థాయికి లోకేశ్ ఎదగాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆకాంక్షించారు. గురువారం పసలపూడి గ్రామంలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు జరిపారు. నియోజకవర్గస్థాయిలో జరిగిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా తెలుగుదేశం పార్టీకి కోటికి పైగా సభ్యత్వాలు సాధించిన ఘనత లోకేశ్‌కు దక్కుతుందన్నారు. భవిష్యత్‌లో భావి భారత ప్రధాని స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి, రామచంద్రపురం వాటర్ డీసీ చైర్మన్ నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ కర్రి వెంకటరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, నల్లమిల్లి వీర్రెడ్డి, టీడీపీ అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వైఆర్కే పరమహంస, మాజీ ఎంపీటీసీ నల్లమిల్లి వెంకన్నబాబు, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లిడి సూర్రెడ్డి, అనుసూరి శ్రీను తదితరులతో పాటు లోకేశ్ యూత్ సభ్యులు నల్లమిల్లి సతీష్‌రెడ్డి, కొవ్వూరి వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం: మండలంలో మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా జరిపారు. టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద కేక్‌కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. జడ్పీ పాఠశాలలో పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. లోకేశ్ పుట్టిన రోజును పురస్కరించుకుని శుభోదయ అంధుల పాఠశాల విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో యువ నాయకులు బండారు సంజీవ్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రామకృష్ణ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు, మండల శాఖ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు, కేతా శ్రీను, నందం వీరవెంకట సత్యనారాయణ, కోట సోమేష్‌తో పాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



రాయవరం: పసలపూడిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి



రామచంద్రపురంలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

రామచంద్రపురం(ద్రాక్షారామ), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం రామచంద్రపురం పట్టణం, ద్రాక్షారామలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాలయం పార్కు వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి మంత్రి సుభాష్ నివాళులర్పించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు దునే శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు కర్రి చిట్టిబాబు, కొట్టువాడ హరిబాబు, సలాది సతీష్‌నాయుడు, యాండ్ర బుల్లి అబ్బులు, ఆర్ఎస్ఎస్ నాయకుడు చెరుకుపల్లి గణేష్‌శర్మ, జనసేన కౌన్సిలరు అంకం శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ కోట సతీష్‌కుమార్ పర్యవేక్షణలో అభయ బ్లడ్‌బ్యాంకు రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకేటి శ్రీకృష్ణ స్వీట్లు పంపిణీ చేశారు.

ద్రాక్షారామలో: ద్రాక్షారామ బోసు బొమ్మసెంటర్‌లో సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి మంత్రి సుభాష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి అరుణ, టీడీపీ నాయకులు డాక్టర్ రాంబాబు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు. న్యాయవాది మాగాపు అమ్మిరాజు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొత్తపల్లి రామారావు, మోతీలాల్, నవీన్, తోట చిన్న, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

మండపేట: దేశానికి సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు మరువలేనివని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేటలో బోస్ జయంతిని జరిపారు. ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో యినపకోళ్ల సత్యన్నారాయణ, మున్సిపల్ కౌన్సిలర్‌లు మలసాని సీతామహలక్ష్మీ, బి.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌లో: ద్వారపూడి జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో శుక్రవారం బోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థినులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె.మురళీకృష్ణ తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: ఆత్రేయపురం మండలం అంకంపాలెం శివశివాని ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతిని జరిపారు. గట్టి బ్రహ్మాజీ, ప్రిన్సిపాల్ చైతన్య జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను జరిపారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొత్తపేట: సుభాష్ చంద్రబోస్ బాటలో యువత పయనించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. వాడపాలెంలో ధర్మసూత్రం ఆధ్యాత్మిక వేదిక ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని జరిపారు. ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండారు నివాళులర్పించారు. కార్యక్రమంలో చోడిశెట్టి పవన్‌సురేష్, సింగిరెడ్డి గోవిందస్వామి, ఆర్ఎస్ఎస్ నాయకుడు ఓలేటి సత్యనారాయణ, పాలూరి సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

పాన్‌షాపుల్లో డీఎస్పీ తనిఖీలు

రామచంద్రపురం(ద్రాక్షారామ), జనవరి 23(ఆంధ్రజ్యోతి): గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగం నిర్మూలనలో భాగంగా గురువారం రామచంద్రపురం డీఎస్పీ బి.రఘువీర్ పాన్‌షాపుల్లో తనిఖీలు జరిపారు. పట్టణంలోని పలు పాన్‌షాపుల్లో ఆయన తనిఖీలు చేశారు. ఆయనతో పాటు రామచంద్రపురం ఎస్ఐ ఎస్.నాగేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వెంకన్న ఒకరోజు ఆదాయం రూ.2.86 లక్షలు

ఆత్రేయపురం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు అన్నప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.2,86,510 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో సూర్యచక్రధరరావు తెలిపారు.

గోకులం షెడ్లు ప్రారంభం

రావులపాలెం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): రావులపాలెం మండలం పొడగట్లపల్లిలో నిర్మించిన గోకులం షెడ్లను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. సాగివారివీధి, జనిపిరెడ్డిపాలెం, వినాయకపాలెం, సోమాలమ్మ గుడి ప్రాం తాల్లో నిర్మించిన గోకులం షెడ్లను ఆయన ప్రారంభించారు. రామాలయం ప్రాంతంలో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

రాయవరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని లొల్ల విశ్వమానవతా సంస్థ ఆధ్వర్యంలో 24న రాయవరంలో వ్యక్తిత్వ వికాసంపై యువతకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు విశ్వమానవతా సంస్థ అధినేత అల్లూరి శ్రీనివాస చౌదరి తెలిపారు. గురువారం లొల్లలో ఆయన మాట్లాడుతూ వివేకానంద జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు, యువతకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ నిర్వహిస్తామన్నారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ జీఎస్ఎన్‌రెడ్డి, డాక్టర్ సాయిబాబా పాల్గొంటారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాయవరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): రాయవరం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ రామచంద్రపురం డీఈఈ కె.రత్నాలరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 11కేవీఏ లైన్ను, బ్రేక్లు, బే ఎక్‌టెన్షన్ లైన్లు, రెండు టవర్లకు వైర్లు బిగించే పనులు చేపట్టనున్నామన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు వెదురుపాక, నదురుబాద, లొల్ల, బిక్కవోలు మండలం కొమరిపాలెం, పందలపాక, తొస్సిపూడి తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

రహదారి భద్రతా నియమాలపై వినూత్న ప్రచారం

రావులపాలెం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఈతకోట టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రత నియమాలపై రావులపాలానికి చెందిన శ్యామ్ అడ్వాన్స్ ఫిజియోథెరపి సెంటర్ అధినేతలు డాక్టర్ మోహిత్, డాక్టర్ సీత కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో బ్లైండ్‌ఫోల్డ్ బైక్‌ర్యాలీ నిర్వహించారు. టోల్‌ప్లాజా వద్ద ప్రాజెక్టు మేనేజర్ కె.బాలసుబ్రహ్మణ్యం, టోల్‌గేట్ మేనేజర్ కర్రి వీరవెంకట సత్యనారాయణ రెడ్డి ఈ బైక్ ర్యాలీని ప్రారంభించారు. రహదారి భద్రతా నియమాలు పాటించాలనే నినాదంతో బైక్ ర్యాలి రావులపాలెం పోలీస్‌స్టేషన్ వరకు సాగింది. సీఐ శేఖర్‌బాబు వీరు చేసిన వినూత్న ప్రచారానికి అభినందించారు. కార్యక్రమంలో గొలుగూరి ఆదిరెడ్డి, ఇంద్రజాలకుడు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



కళ్లకు గంతలు కట్టుకుని బైక్ నడుపుతున్న శ్యామ్ అడ్వాన్స్ ఫిజియోథెరిఫీ వైద్యుడు మోహిత్



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం మెమొంటోను అందుకుంటున్న ద్వారపూడి విద్యార్థులు

ద్వారపూడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

మండపేట, జనవరి, 23(ఆంధ్రజ్యోతి) అమలాపురంలో గురువారం జరిగిన క్రీడా పోటీల్లో ద్వారపూడి చేకూరి కాశివిశ్వనాధరాజు జిల్లా పరిషత్ విద్యార్థులు విజేతలుగా నిలి చారు. వాలీబాల్ విభాగంలో పాఠశాల విద్యా ర్థులు సత్తా చాటారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్, జిల్లా విద్యాధికారి షేక్‌సలీబాషా చేతుల మీదు గా ప్రశంసాపత్రాలు, ట్రోఫీని అందుకున్నారు. విజేతలైన విద్యార్థులు వైమాని నరేంద్ర, డి.అజయ్, బి.నరేంద్ర, వైమాని శ్రావణ కుమార్, ఆదర్శకుమార్, రాయుడు చిరంజీవి, దేవి, ఇస్లాం, ఆర్.చిరంజీవి, అఖిల్, యేసురాజులను అభినందించారు. కోచ్ కల్యాణ్, హెచ్ఎం సుబ్రహ్మణ్యం, సర్పంచ్ ఈతకోట కిన్నెర, మండపేట టీడీపీ అధ్యక్షుడు యరగతపు బాబ్జి, రమేష్‌రాజు, విద్యా కమిటీ చైర్మన్ పల్ల వీరబాబు, కె.మురళి, స్వామిప్రసాద్ తదితరులు అభినందించారు.

పాడి రైతులకు కూటమి ప్రభుత్వం అండ

కొత్తపేట ఎమ్మెల్యే బండారు

రావులపాలెం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): పాడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పొడగట్లపల్లిలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశుఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు, మండల శాఖ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాణింగపల్లిలో పశు ఆరోగ్య శిబిరం

కె.గంగవరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాణింగపల్లి గ్రామంలో గురువారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ చీకట్ల సునీత, టీడీపీ నాయకుడు బలుసు నాగేంద్ర ప్రారంభించారు. శిబిరంలో డాక్టర్ ఎం.బిందు పశువులకు పలు రకాల వైద్య పరీక్షలు జరిపి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

బెల్లపుఊట ధ్వంసం

ఆత్రేయపురం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలం బొబ్బర్లంకలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమీషనరు రేణుక ఆదేశాల మేరకు గురువారం సారా తయారీ స్థావరాలపై సీఐ కాత్యాయని ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1900 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. త్సల్లా వెంకటేశ్వరరావు నుంచి 5 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎక్సైజ్ ఎస్ఐ అన్నవరం తెలిపారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కపిలేశ్వరపురం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): అంగర పీహెచ్‌సీలో ప్రతి మంగళవారం నిర్వహించే దంత వైద్య శిబిరం, ప్రతీ గురువారం నిర్వహించే కంటి వైద్య శిబిరం ఒకటి, మూడవ గురువారం నిర్వహించే కార్డియాలజిస్ట్, ప్రతీ శుక్రవారం నిర్వహించే ఆర్థోపెటిక్ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారిణి రత్నకుమారి తెలిపారు. గురువారం అంగర పీహెచ్‌సీ ఆవరణ లోని బలుసు రుద్రయ్య మెరియల్ ట్రస్ట్ నిర్మించిన ప్రత్యేక బ్లాక్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బొల్లినేని హాస్పిటల్స్‌కి చెందిన కార్డియాలజిస్ట్ జి.సన్యాసిపాత్రుడు 22 మంది రోగులకు వైద్యసేవలందించడంతో పాటు 20 మందికి ఈసీజీ తీసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రత్నకుమారి, ఎంపీహెచ్‌ఈవో జె.మల్లిఖార్జునుడు, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పాడి రైతులకు మెరుగైన సేవలు కృషి


కపిలేశ్వరపురం, జనవరి 23(ఆంధ్రజ్యోతి) : పాడి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కపిలేశ్వరపురం సర్పంచ్ సాకా శ్రీనివాస్ అన్నారు. గురువారం కపిలేశ్వరపురం, పడమరఖండ్రికలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశుఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కపిలేశ్వరపురంలో నిర్వహించిన పశుఆరోగ్య శిబిరాలు సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈనెల 31 వరకూ నిర్వహించే పశుఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ ఆలమూరు ఏడీ ఎల్. అనిత కోరారు. కార్యక్రమాల్లో పశుసంవర్ధకశాఖ ఏడీ ఒ.రామకృష్ణ, ఎంపీటీసీలు గొల్లపల్లి సోనియా, శీలం భాస్కరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ పువ్వల చిట్టిబాబు, టీడీపీ గ్రామ అధ్యక్షులు నామాల బొజ్జియ్య, పడమరఖండ్రిక ఎంపీటీసీ పి.శేషారత్నం, తిరునాతి వెంకటేశ్వరరావు తదితరులతో పాటు రైతులు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన కలిగి ఉండాలి

మండపేట, జనవరి 23(ఆంధ్రజ్యోతి) విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్‌పై అవగాహన కలిగి ఉండాలని మండపేట ఎంవీఐ ఎన్.లక్ష్మీశ్రీదేవి అన్నారు. మండపేట ఎంపిస్ పాఠశాల్లో గురువారం రవాణశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు రవాణా వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో రవాణాశాఖ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్స్ డే ఉత్సవాలను వేడుకగా జరపాలి

ఆత్రేయపురం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఈ నెల 25న నిర్వహించే 15వ జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని తహశీల్దారు రాజేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం రెవెన్యూ కార్యాలయంలో బీఎల్వోలతో ఆయన సమావేశం నిర్వహించారు. 25న ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించడం, ముగ్గుల పోటీలు నిర్వహించడం, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం తదితర అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు.



తహశీల్దారు కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న తహశీల్దార్ రాజేశ్వరరావు

దివ్యాంగుల పింఛన్ల తనిఖీలు

ఆలమూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మండలంలో రూ.15వేలు పింఛన్ తీసుకుంటున్న పింఛన్‌దారుల ఇంటికి వెళ్లి తనిఖీలు చేశారు. ఆలమూరు మండలంలో పెదపళ్ల పీహెచ్‌సీ పరిధిలో 11 పింఛనులు ఉండగా వారిలో 10 మంది ఇంటికి వైద్య బృందం వెళ్లి పరిశీలించారు. చొప్పెల్ల పీహెచ్‌సీ పరిధిలో 22 పింఛన్లు ఉండగా దీనిలో 12 మందికి వైద్య పరీక్షలు చేసి చొప్పెల్ల, పెదపళ్ల వైద్యాధికారులు సువక్షలానాయుడు, సాయికిషోర్‌ల అధ్వర్యంలో వైద్యుల బృందం ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. మిగిలిన వారికి ఈనెల 27న వికలాంగుల పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్య బృందం వివరించారు.



మోదుకూరులో దివ్యాంగులను పరిశీలిస్తున్న వైద్యుల బృందం

కంటి వైద్య పరీక్షలు

ఆలమూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఆలమూరు మండలం కలవచర్లలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 320 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ వడ్డి వెంకన్న పర్యవేక్షణలో రాజమహేంద్రవరం ఒఎన్జీసీ, వేమగిరి పరమహంస కంటి ఆసుపత్రిల సంయుక్త అధ్వర్యంలో జరిగిన ఈ క్యాంపులో కలవచర్లతోపాటు పలు గ్రామాలకు చెందిన వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. పలువురికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేయగా వీరిలో 40 మందికి కంటి ఆపరేషన్ కోసం ఎంపిక చేశారు. వీరిని వేమగిరిలోని ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ చేయించనున్నట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో కలవచర్ల సర్పంచ్ వడ్డి వెంకన్న, ఓఎన్జీసీ అధికారులు, వేమగిరి పరమహంస కంటి ఆసుపత్రి సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.